


# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 17-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 155 రూ॥ 6.00


# అధికారుల లీలలు..ప్రభుత్వానికి పంగనామాలు!!

# లిస్టులో కోత..వసూలుకు వాత!?

# లిస్ట్ చిన్నదైంది లిటిగేషన్ ఇక్కడే మొదలైంది?




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888



| District wise abstract of PV Mills | | |
|---|---|---|
| S.No | District | No.of Mills |
| 1 | Bhadradri Kothagudem | 33 |
| 2 | Hanumakonda | 9 |
| 3 | Jagtial | 35 |
| 4 | Jangoan | 6 |
| 5 | Jayashankar Bhoopalpally | 15 |
| 6 | Jogulamba Gudwal | 24 |
| 7 | Kamareddy | 53 |
| 8 | Karimnagar | 16 |
| 9 | Khammam | 45 |
| 10 | Komaram Bheem Asifabad | 7 |
| 11 | Mahabubabad | 24 |
| 12 | Mahabubnagar | 11 |
| 13 | Mancherial | 29 |
| 14 | Medak | 66 |
| 15 | Mulug | 14 |
| 16 | Nagarkurnool | 39 |
| 17 | Nalgonda | 36 |
| 18 | Narayanpet | 28 |
| 19 | Nirmal | 1 |
| 20 | Nizamabad | 72 |
| 21 | Peddapalli | 28 |
| 22 | Rajanna Sircilla | 3 |
| 23 | Rangareddy | 11 |
| 24 | Sangareddy | 14 |
| 25 | Siddipet | 5 |
| 26 | Suryapet | 6 |
| 27 | Vikarabad | 16 |
| 28 | Wanaparthy | 4 |
| 29 | Warangal | 43 |
| 30 | Yadadri Bhuvanagiri | 30 |
| | Total | 723 |




## బకాయిలున్న పెద్ద మిల్లర్లకు ఊరట!

- పెద్ద మిల్లర్లను వదిలేద్దాం! చిన్న మిల్లర్ల ను శిక్షిద్దాం!
- పెద్ద మిల్లర్లు, అధికారులు ఒకరికొకరు సంహరించుకుందాం!
- ఒక అండర్‌స్టాండింగ్ కొద్దాం..
- మిల్లర్లు తప్పించుకునే మార్గాల కోసం అధికారుల మంత్రాంగం.
- మిల్లర్ల కు అధికారుల ఊడిగం.. ప్రభుత్వ ఆదేశాలపై నిర్లక్ష్యం!?




## లిస్ట్ ఎందుకు చిన్నదైంది?

## వెయ్యి మందిని ఎందుకు తొలగించారు?

- అడిగే వారు లేరు..చెప్పేవాళ్ళు అసలే లేరు?
- మిల్లర్ల నుంచి బకాయిలు వసూలు చేయాల్సిందే అని పట్టుదలతో ప్రభుత్వం.
- బకాయిల వసూలు ఎలా తప్పించుకుందాం అని మిల్లర్ల పథకం.

# బకాయి మిల్లర్ల తొలి లిస్ట్ 1790?


# రాత్రికి రాత్రే మారిన లిస్ట్ 723!

- పెద్ద మిలర్లు టెండర్ ప్యాడి కూడా బకాయి ఉన్నవాళ్లే
- పెద్ద మిల్లార్లంతా రన్నింగ్ ప్యాడి కూడా బాకీ ఉన్నవాళ్లే!
- వడ్ల బస్తాలు వంకతో ఊకతో బస్తాలు నింపిన వాళ్లే!
- పెద్ద పెద్ద నాయకుల అండ ఉన్నవాళ్లే
- మిలర్ల యూనియన్ నాయకులుగా చలామణి అవుతున్న వాళ్లే!
- అధికారులకు విచ్చలవిడిగా లంచాలు ఇచ్చిన వాళ్లే
- అధికారులు తయారు చేసిన లిస్టులో లేని వాళ్లే
- కుదించిన లిస్టులో వున్నది చిన్న చిన్న మిలర్లు మాత్రమే

- లిస్టు బయటకు వచ్చిన వెంటనే బడా మిల్లర్ల నాయకుల జూమ్ మీటింగ్?
- ఫిజికల్ వెరిఫికేషన్ ఎలాగైనా ఆపిస్తాం! అధికారులను మేనేజ్ చేస్తాం!!
- అధికారుల నుంచి ఒకటి రెండు రోజులు సమయం కోరుతాం!!
- జిల్లాకు రెండు మిల్లులను ఫిజికల్ వెరిఫికేషన్ చేయమని ఒప్పిస్తాం!!
- ఈ లోగా ఆ రెండు మిల్లుల పేర్లు మనమే ఫైనల్ చేసి ఇద్దాం!!
- ఫిజికల్ వెరిఫికేషన్ చేయించే ఆ రెండు మిల్లుల్లో వడ్లని కరెక్ట్ గా ఉంచుదాం!!
- అధికారులకు సహకరించినట్లు ఉంటుంది.
- ఫిజికల్ వెరిఫికేషన్ జరిగినట్లు ఉంటుంది.
- తప్పించుకునే దారి దొరుకుతుంది.

హైదరాబాద్, నేటిధాత్రి:

శత కోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయలు అని పెద్దలు ఊరికే అనలేదు. భవిష్యత్తులో సివిల్ సప్లై శాఖలో ఇలాంటివి ఏదో జరుగుతుందని ముందే ఊహించిన కరక్టుగా చెప్పినట్లున్నారు. ఓ వైపు ప్రభుత్వం బకాయిలు వున్న మిల్లర్ల నుంచి వసూళ్ల కోసం ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసినా కొంత మంది అధికారుల మూలంగా ప్రభుత్వ లక్ష్యానికి అడుగడుగునా తూట్లు పడుతున్నాయి. మిలర్లు పెట్టిన చిల్లులు పూడలేకపోతున్నాయి. పదేళ్ల కాలంగా కొండలా పేరుకుపోయిన వసూళ్లు వేల కోట్లకు చేరుకున్నాయి. ఒక్కొ బడా మిల్లర్ వద్ద వందల కోట్లు పెండింగ్‌లో వున్నాయి. ఇంత కాలం ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోలేదు. అదికారులు చెప్పే మాటలు విన్నారు. నిజమే అనుకొని పాలకులు నమ్ముతూ వస్తున్నారు. కాని సివిల్ సప్లైలో కొంత మంది అవినీతి అదికారుల మూలంగా మొత్తం వ్యవస్ధనే భ్రష్టు పట్టిపోయేదాకా తెచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బకాయిల వసూలు మీద ప్రత్యేక దృష్టిపెట్టారు. అది నచ్చని మిల్లర్లు ఏకంగా ప్రభుత్వాన్నే సవాలు చేసే దాకా వెళ్లారు. అందుకు అధికారుల ప్రోత్సహం కూడా వుందనేది కొన్ని లెక్కలను బట్టి అంచనా వేయొచ్చన్నది మరోసారి రుజువైంది. ఇటీవల ప్రభుత్వం బాకాయిల మిల్లర్ల సంఖ్యను 1790గా తేల్చింది. మొత్తం మిల్లర్లు 3000కు పై చిలుకు వుంటారు. అయితే అందులో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా బకాయిలు చెల్లించిన వారున్నారు. వాళ్లను తీసేయగా మొత్తం మొండి బకాయిదారులు 1970 మంది తేలారు. జిల్లాల వారిగా ప్రభ్వుత్వం లిస్టు తయారు చేసింది. అయితే అదికారుల మూలంగా ప్రభుత్వం తేల్చిన లిస్టు కాస్త రాత్రికి రాత్రి 723కు తగ్గింది. ఒక వేళ మరోసారి అదికారులు వడపోత పోసినా అంత మంది మిల్లర్ల పేర్లుతొలగిపోవడం అసాధ్యం. కాని అదికారులు తల్చుకుంటే ఏమైనా చేయగలరు? అని చెప్పడానికి ఇది మంచి సాక్ష్యంగా మిగిలింది. అయినా రాత్రికి రాత్రికి అదికారులు లిస్టులను ఎలా చిన్నది చేశారు? దాని వెనుక ఎవరున్నారు? ప్రభుత్వానికి ఎందుకు పంగనామాలు పెడుతున్నారు? సిఎం. రేవంత్‌రెడ్డి ఆదేశాలను సైతం ఎలా బేకాతరు చేస్తున్నారు? మిల్లర్లను రక్షించేందుకు ప్రయత్నం చేస్తున్న అదికారులు ఎవరు? అనేది ముందు తేలాల్సిన అవసరం వుంది. పెద్ద లిస్టు కాస్త చిన్నదైంది. బాకాయి మిల్లర్లకు సమాచారం చేరింది. లిస్టులో వున్న పేర్లలో అదికారులు పనిగట్టుకొని కోత పెట్టేశారు. వసూళ్లకు వాత మొదట్లోనే పెట్టాలని చూస్తున్నారు. వందల కోట్లలో బకాయిలు వున్న పెద్ద పెద్ద మిలర్లకు ఊరట కల్గించేలా పథకం ఎవరు రచించారు? అదికారులు లీలలు ఇలా వుంటే ఏ ప్రభుత్వమైనా ఏం చేస్తుంది? పెద్ద మిల్లర్లను వదిలేద్దాం.. చిన్న మిల్లర్లను శిక్షిద్దామనే ఆలోచనతో అదికారులు వున్నారు? పైగా పెద్ద మిల్లరు, అదికారులు ఒకరికొకరు సహకరించుకుందాం? అనే రీతిలో ఒప్పందలు కుదుర్చుకుంటున్నట్లు తెలుస్తోంది. అందుకే అంత పెద్ద లిస్టు చిన్నదైపోయింది. అది కూడా వసూలు చేయకుండా మరో ఎత్తుగడ వేసేందుకు మిల్లర్లకు, అదికారుల మధ్య మరో అవగాహన కుదిరినట్లు కూడా తెలుస్తోంది. మొత్వానికి బకాయిల వసూలు అనేది తూతూ మంత్రంగా నిర్వహించాలని అదికారులు నిర్ణయం తీసుకున్నట్లు కూడా సమచారం అందుతోంది. ఇప్పటికే బకాయిలు వున్న పెద్ద మిల్లర్లు, అదికారులు ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. ఎలాగైనా పెద్ద పెద్ద మిల్లర్లను ఈ ఉపద్రవం నుంచి తప్పించాలని కొంత మంది అదికారులు పన్నాగం పన్నుతున్నట్లు సమాచారం. ముందు లిస్టు తయారు చేసిన వారు ఎవరు? ఆ లిస్టులో నుంచి సుమారు వెయ్యిమందికిపైగా తొలగించిన వారు ఎవరు? అనేది తేలాల్సి వుంది. ఇక్కడ అడిగే వారు లేరు. చెప్పే వారు లేకుండాపోయారు? ఎలాగైనా మిల్లర్లను బకాయిలు వసూలు చేయాలన్న పట్టుదలతో ప్రభుత్వం వుంది. ఆ లక్ష్యానికి ఇప్పటికే అధికారులు అడుగడుగునా తూట్లు పొడుస్తూనే వస్తున్నారు. ఇక్కడ మరో విశేషమేమిటంటే అదికారులు తప్పించాలని చూస్తున్న వారిలో టెండర్ ప్యాడీ బకాయి దారులు కూడా వుండడం గమనార్హం. టెండర్ ప్యాడీ బాకాయిదారులు ఎగ్గొట్టిన బకాయిలు అంతా ఇంతా కాదు? అయినా వాళ్లను తప్పించాలని అదికారులు చూస్తున్నారు. ఎందుకంటే గతంలో టెండర్ ప్యాడీ బకాయిదారులైన పెద్ద పెద్ద మిల్లర్లనుంచి పందికొక్కులు మింగినట్లు కొంత మంది అధికారులు లంచాలు మింగారు. అదికారులు కొంత మంది కోట్లకు పడగలెత్తారు. లంచాల సొమ్ముతో వందల కోట్లు అదికారులు కూడబెట్టుకున్నారు? అలాంటి అధికారులు బడా మిల్లర్లను కాపాడే పనిలో బిజీగా వున్నారు. అటు టెండర్‌ప్యాడీతోపాటు, ఇటు రన్నింగ్ ప్యాడీ కూడా ఈ బడా మిల్లర్లు ఎగ్గొట్టారు. ఇలా అటు టెండర్ ప్యాడీ, ఇటు రన్నింగ్‌ప్యాడీ ఎగ్గొట్టి వందల కోట్లు వెనకేసుకున్నారు. ఇప్పుడు కట్టమంటే మాత్రం ఎలా తప్పించుకోవాలన్నదానిపై దారులు వెతుక్కుంటున్నారు. కొంత మంది అధికారులు బహిరంగంగానే వారికి సహకరిస్తున్నారు? అనడానికి లిస్టులో పెద్ద పెద్ద మిల్లర్ల పేర్లు కనిపించకుండా పోవడమే సాక్ష్యం. ఇక అదికారులు ఫిజికల్ వెరిఫికేషన్‌కోసం వెళ్లే వడ్ల బాస్తాల స్ధానంలో ఊక బస్తాలు నింపి అదికారుల చేత తప్పుడు లెక్కలు రాయించుకున్నవాళ్లే కావడం గమనార్హం. వీళ్లకు ఇటు మిల్లర్ల అసోసియేషన్ అండ వుంది. అమాయకులైన చిన్న చిన్న మిల్లర్లు వాళ్లను నాయకులుగా ఎన్నుకోవడం వల్ల బడా మిల్లర్లు మరిన్ని తప్పులు చేయుడానికి అవకాశం కల్పించినట్లైంది. చిన్న మిల్లర్లను చిదిమేసేందుకు మొదటి నుంచి చూస్తున్న బడా మిల్లర్లనే చిన్న మిల్లర్లు గుడ్డిగా నమ్మి పదే పదే మోస పోతూనే వున్నారు. ఇప్పుడు కూడా పెద్ద మిల్లర్లు తప్పించుకొని, చిన్న మిల్లర్లను ఇరికించే కుట్రలు చేస్తూనే వున్నారు. వారికి అధికారులు వంత పాడుతున్నారు. చిన్న మిల్లర్లను తొక్కేసి, బకాయిల వసూలు పేరుతో వారిని చిదిమేసేందుకు చూస్తున్నారు. తమను ఇరికించి పెద్ద మిల్లర్లు తప్పించుకుంటున్నారనే అపవాదు లేకుండా ఎలా చూసుకోవాలనేదానిపైకూడా పెద్ద మిల్లర్లు కుట్రలకు తెరలేపుతున్నారు. లిస్టు బైటకు వచ్చిన వెంటనే పెద్ద పెద్ద మిలర్లను రాత్రి పూట జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. చిన్న మిల్లర్లు తిరుగుబాటు చేయకుండా ముందస్తు చర్యలు చేపడతామని హమీ ఇచ్చేందుకు మరో ఎత్తుగడ వేస్తున్నారు. చిన్న మిల్లర్లకు మద్దతుగా వుంటామని, అండగా వుంటామని నమ్మించే ప్రయత్నం అటు వైపు కూడ చేస్తున్నారు. ఇటు అదికారులతో కలిసి చిన్న మిల్లర్లను ఇరికించే కుట్ర చేస్తూనే మరో వైపు చిన్నమిల్లర్లను కాపాడతామని అబద్దాలు చెప్పి మోసం చేసేందుకు సిద్దమౌతున్నారు. ఒకటి రెండు రోజులు ఫిజికల్ వెరిఫికేషన్ వాయిదా వసేలా చూస్తామని హామీలు గుప్పిస్తున్నారు. జిల్లాలో ఒకటో రెండో మిల్లుల వెరిఫికేషన్ కోసం ఆ లిస్టులను తామే ఇస్తామని కూడా చెబుతున్నారని సమాచారం. అలా రెండు మూడు మిల్లుల్లో వడ్లు రాత్రికి రాత్రి సమకూర్చి అధికారులు వచ్చినప్పుడు అంతా సవ్యంగానే వుందని నమ్మిస్తామని చిన్న మిల్లర్లకు భరోసా కల్పిస్తున్నారు. ఇలా చిన్న మిల్లర్లను కూడా తిప్పిస్తామని బుకాయిస్తున్నారు. ఇది నమ్మకశ్యంగా లేదని చిన్న మిల్లర్లు ఆందోళన చెందుతున్నారు. అయితే ప్రభుత్వం విడుదల చేసిన లిస్టునే చిన్నది చేసిన తమకు వెరిపికేషన్ ఆపడం పెద్ద సమస్య కాదని చిన్న మిల్లర్లు కంగారు పడాల్సిన అవసరం లేదని కూడా చెబుతున్నారట. ఇదంతా పెద్ద మిల్లర్లు తప్పించుకునేందుకు ఆడుతున్న నాటకమనేది తేలిపోతోంది. అయినా చిన్న మిల్లర్లను నమ్మించే పనిలో పెద్ద మిల్లర్లున్నారు. పెద్ద మిల్లర్లను తప్పించే పనిలో అధికారులున్నారు. అటు ప్రభుత్వాన్ని ఇటు చిన్న మిల్లర్లను ముంచేందుకు అటు అధికారులు, ఇటు పెద్ద కుయుక్తులు పన్నుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా చూసేందుకు అదికారులు కుట్రలు పన్నుతున్నారు. మిల్లర్లను కాపాడేందుకు శాయశక్తులా పనిచేస్తున్నారు???


# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక


గురువారం 17-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 155 రూ॥ 6.00


# సమర్థవంతమైన పాలనాదక్షుడు



# చంద్రబాబు నాయుడు





- ఆధునిక సదుపాయాలతో సైబర్స్ టవర్స్ నిర్మాణం
- హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ హబ్‌గా మార్చిన ఘనత ఆయనదే
- అమరావతి అభివృద్ధికి పట్టుదలతో కృషి
- దేశంలో అత్యంత శక్తివంతమైన నేతల్లో ఒకరు
- పాలనలో కంప్యూటర్ సాంకేతికత ప్రవేశపెట్టిన దార్శనికుడు
- సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలకు మంచి ఆదరణ
- అత్యాధునిక సౌకర్యాలతో అమరావతి నిర్మాణం

- 1990ల కాలంలో దేశ రాజకీయాల్లో చక్రం తిప్పిన ఘనత
- ఇద్దరు రాష్ట్రపతుల ఎంపికలో ఆయన పాత్ర కీలకం
- ముగ్గురు ప్రధానుల హయాంలో అద్భుత వ్యూహకర్తగా పేరు



## ఐటీ రంగంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచపటంలో నిలిపిన ఘనుడు




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


**హైదరాబాద్, నేటిధాత్రి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక దార్శనికుడైన నాయకుడిగా, సమర్థవంతమైన పాలనాదక్షుడిగా గుర్తింపు పొందారు. ఐటీ రంగంలో సంస్కరణలు తేవడం ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపిన ఆయన, నవ్యాంధ్ర నిర్మాణంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వ పటిమను మరియు ప్రత్యేకతలను తెలిపే అనేక ఉదాహరణలు న్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో హైటెక్‌సిటీ నిర్మాణంతో హైదరాబాద్‌ను ఒక అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చారు. బిల్ గేట్స్, సుందర్ పిచాయ్ వంటి ప్రపంచ దిగ్గజాల ప్రశంసలు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నూతన రాజధాని అమరావతిని తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా, రాష్ట్ర ఆర్థిక వఅద్ధి కేంద్రం గా మార్చేందుకు పట్టుదలతో కఅషి చేస్తున్నారు. సాంకేతికతను జోడించి పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం ఆయన ప్రత్యేకత. ఇటీవల ఏపీ ప్రభుత్వ "స్పీడ్ ఆఫ్ గవర్నెన్స్" జాతీయస్థాయిలో చర్చనీయాంశంగా నిలిచింది. 2024 ఎన్నికలలో అద్భుత విజయం సాధించి, ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని నాల్గవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నేడు దేశంలోనే అ త్యంత శక్తివంతమైన రాజకీయ నేతలలో ఒకరిగా నిలుస్తూ, కేంద్ర ప్రభుత్వంలోనూ మరియు ప్రాంతీయ అభివఅద్ధిలోనూ అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. ఆయన నాయకత్వంలోని సానుకూల దఅక్పథం, పెద్ద కలలు కనడం మరియు వాటిని నిజం చేసే కార్యదీక్ష నేటి యువత రానికి ఒక గొప్ప ఆదర్శం.

### ఐటీ పితామహుడు

నారా చంద్రబాబు నాయుడు గారిని "ఐటీ పితామహుడు" అని పిలవడం వెనుక మూడు దశా బ్దాల సుదీర్ఘమైన శ్రమ, ముందుచూపు మరియు అద్భుతమైన విజయాలు ఉన్నాయి. 1990ల కాలంలో ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ రంగానికి వేసిన పునాదులు నేడు తెలుగు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారి ఎదుగుదలకు కారణమయ్యాయి. ఆయనకు ఈ పేరు రావడానికి గల ప్రధాన కారణం, హైటెక్ సిటీ నిర్మాణం. 1990ల చివర లో మాదాపూర్ ప్రాంతంలో అత్యంత ఆధునిక సదుపాయాలతో కూడిన "సైబర్ టవర్స్" భవనాన్ని నిర్మించి, హైదరాబాద్‌ను ఐటీ పరిశ్రమకు ప్రధాన చిరునామాగా మార్చారు. ఆ తర్వాత ఇది "సైబరాబాద్" (Cyberabad) గా రూపాంతరం చెందింది. 1997లో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్‌తో కేవలం 10 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో, తన పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా హైదరాబాద్ గొప్పదనాన్ని వివరించి ఆయన్ను ఒప్పించారు. ఫలితంగా అమెరికా వెలుపల మైక్రోసాఫ్ట్ తన మొట్టమొదటి అంతర్జాతీయ డెవలప్‌మెంట్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. నాడు ఆయన అనుసరించిన సరళీకఅత విధానాలు, కల్పించిన మౌలిక సదు పాయాల వల్ల మైక్రోసాఫ్ట్, ఒరాకిల్, గూగుల్, డెల్ వంటి అంతర్జాతీయ ఐటీ దిగ్గజాలు హైదరాబాద్‌కు క్యూ కట్టాయి. ఐటీ రంగానికి అవసరమైన మానవ వనరులను (ఉద్యోగులను) ఇక్కడే తయారు చేసేందుకు వీలుగా, నాణ్యమైన సాంకేతిక విద్యను అందించే ప్రతిష్టాత్మక ఐఐఐటీ హైదరాబాద్‌ను ఆయన హయాంలోనే నెలకొల్పారు. కేవలం ఐటీ కంపెనీలకే పరిమితం కాకుండా, 'కంప్యూటర్' సాంకేతికతను ప్రభుత్వ పాలనలో ప్రవేశపెట్టి, సామాన్య ప్రజలకు సేవలను వేగవంతం చేసిన తొలి ముఖ్యమంత్రులలో చంద్రబాబు నాయుడు ఒకరు. ఈ ఘనమైన చరిత్ర ఉన్నందునే, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన గూగుల్ వంటి గ్లోబల్ సంస్థల ద్వారా భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ, ఏపీలో ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యూనివర్సిటీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. సాంకేతికతతో సమాజంలో విప్లవాత్మక మార్పులు తేవచ్చని 30 ఏళ్ల క్రితమే నిరూపించినందుకే ఆయన్ను ప్రజలు, విశ్లేషకులు గౌరవంగా "ఐటీ పితామహుడు" అని పిలుచుకుంటారు.

### నవ్యాంధ్ర అమరావతి సంకల్పం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అత్యంత ప్రతిష్టాత్మకమైన, ప్రతిఫలాత్మకమైన కలల ప్రాజెక్ట్ "నవ్యాంధ్ర అమరావతి సంకల్పం". 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఎటువంటి రాజధాని, మౌలిక సదుపాయాలు లేని స్థితిలో, కేవలం ఒక గ్రాఫిక్స్ లేదా కల కాకుండా రాబోయే తరాల భవిష్యత్తు కోసం ఒక అంతర్జాతీయ స్థాయి గ్లోబల్ సిటీని నిర్మించాలనే పట్టుదలే ఈ సంకల్పం. ప్రస్తుతం 2026 నాటికి, ఆయన నాయకత్వంలో అమరావతి నిర్మాణం సరికొత్త ఊపును అందుకోవడమే కాకుండా చట్టబద్ధమైన మరియు సాంకేతిక పరమైన మైలురాళ్లను అధిగమిస్తోంది. గతంలో ఉన్న మూడు రాజధానుల గందరగోళానికి తెరదించుతూ, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టానికి సవరణలు తీసుకువచ్చి అమరావతిని ఆంధ్రప్రదేశ్ యొక్క ఏకైక, శాశ్వత రాజధానిగా పార్లమెంట్ వేదికగా చట్టబద్ధమైన గుర్తింపు సాధించారు. ప్రపంచ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా, కేవలం చంద్రబాబు నాయుడు గారి పిలుపును, విజన్‌ను నమ్మి కృష్ణా-గుంటూరు ప్రాంత రైతులు సుమారు 33,000 ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ప్ర భుత్వానికి ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ రైతులకు వార్షిక కౌలు గడువును 10 ఏళ్ల నుంచి 15 ఏళ్లకు పెంచి వారి త్యాగాన్ని గౌరవించింది. సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంతో రూపుది ద్దుకున్న అమరావతి ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్-2.0 ద్వారా పర్యావరణ అనుకూలమైన, అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కూడిన నగరాన్ని నిర్మిస్తున్నారు. ఐటీ రంగానికి హైదరాబాద్‌ను కేంద్రాన్ని చేసిన ఆయన, అమరావతిని భారతదేశపు మొట్టమొదటి "డీప్-టెక్ క్యాపిటల్" గా మార్చడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఐబీఎం (ఐబీఎం), టీసీఎస్ (టీసీఎస్) వంటి సంస్థలతో కలిసి క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ మరియు ప్రతిష్టాత్మక బిట్స్ పిలానీ క్యాంపస్‌లను ఇక్కడికి తీసుకువస్తున్నారు. కాలుష్య రహితంగా, పోల్స్-ఫ్రీ (స్తంభాలు లేని అండర్ గ్రౌండ్ కేబులింగ్), సహజమైన జలాశయాలు మరియు పచ్చదనంతో కూడిన పర్యావరణ నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటోంది. వరల్డ్ బ్యాంక్ మరియు ఏషియన్ డెవలప్ మెంట్ బ్యాంక్ నిధులతో సుమారు ?56,000 కోట్ల విలువైన 91 ప్రాజెక్టులు ప్రస్తుతం శరవే గంగా సాగుతున్నాయి. ఐకానిక్ సెక్రటేరియట్ టవర్లు, అసెంబ్లీ భవనం, హైకోర్టు మరియు సీడ్‌యాక్సెస్ రోడ్ల (ఈ-3) నిర్మాణాలు వేగంగా తుది దశకు చేరుకుంటున్నాయి. చంద్రబాబు నాయుడు దఅష్టిలో అమరావతి కేవలం ఒక పరిపాలనా కేంద్రం కాదు; అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక మరియు రాష్ట్ర ఆర్థిక వఅద్ధికి ప్రధాన ఇంజన్.

### ప్రజాదరణ పొందిన నాయకుడు

నారా చంద్రబాబు నాయుడు కేవలం ఒక పరిపాలనా దక్షుడే కాకుండా, ప్రజల కష్టసుఖాలను ఎరిగిన అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడు . నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన ఆయన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదొడుకులను తట్టుకుంటూ, ప్రతిసారీ ప్రజల మద్దతుతో మరింత బలంగా ప్రజాసేవలోకి రావడం ఆయన ప్రత్యేకత. ఆయనను ప్రజాదరణ పొందిన మేటి నేతగా నిలిపిన ప్రధాన అంశాలీవిధంగా వున్నాయి. రాజకీయాల్లో ఒడిదొడుకులు సహజమని భావించి, ప్రజల కోసం నిరంతరం పోరాడిన ఆయనకు 2024 ఎన్నికలలో ప్రజలు చారిత్రాత్మకమైన బంపర్ మెజారిటీతో విజయాన్ని అందించారు. నాల్గవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయనపై సామాన్య ప్రజల్లో ఉన్న అచంచలమైన నమ్మకానికి ఈ విజయమే నిదర్శనం.

**సంక్షేమం – అభివృద్ధి సమతుల్యత:** చంద్రబాబు నాయుడు గారిని ఒకవైపు ఐటీ, మౌలిక సదుపాయాల లీడర్‌గా చూస్తూనే, మరోవైపు పేదల పక్షపాతిగా ప్రజలు గుర్తిస్తారు. ఆయన ప్రవేశపెట్టిన "సూపర్ సిక్స్" సంక్షేమ పథకాలు ప్రస్తుతం ప్రజల జీవితాల్లో ఆర్థిక భద్రతను నింపుతున్నాయి. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా వఅద్ధులు, వికలాంగులు మరియు వితంతువుల సామాజిక భద్రత కోసం వేల కోట్ల రూపాయలను నేరుగా లబ్ధిదారులకు అందిస్తూ దేశంలోనే రికార్డు సృష్టించారు. తల్లికి వందనం పథకం కింద పాఠశాలలకు వెళ్లే పిల్లల తల్లుల ఖాతాల్లో నేరుగా 10,090 కోట్లు జమ చేస్తూ లక్షలాది కుటుంబాలలో విద్యా జ్యోతిని వెలిగిస్తున్నారు. రైతన్నల పెట్టుబడి సాయం కోసం ఏటా రూ. 20,000 వరకు ఆర్థిక సాయం అందిస్తూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారు.

**మహిళా సాధికారత:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం (స్త్రీ శక్తి) మరియు 'దీపం' పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీతో మహిళల హఅదయాల్లో స్థానం సంపాదించారు. పేదలు, కార్మికులు మరియు ఆకలితో ఉన్న సామాన్యుల కోసం కేవలం రూ. 5 లకే నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించే "అన్నా క్యాంటీన్లు" మళ్లీ ప్రారంభించి లక్షలాది మంది ఆకలి తీరుస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభతరం చేసేందుకు టెక్నాలజీని ఉపయోగించి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా దాదాపు 878 సేవలను నేరుగా ప్రజల మొబైల్స్ కే అందిస్తున్నారు. దీనిని ఇప్పటికే కోటికి పైగా ప్రజలు ఉపయోగించుకోవడం ఆయన పాలనకు దక్కిన ప్రజాదరణ. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు రియల్-టైమ్ గవర్నెన్స్ (ఆర్‌టీజీఎస్) ద్వారా ప్రజల సంతఅప్తి స్థాయిని నేరుగా తెలుసుకుంటూ, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేలా ప్రజాస్వామ్య బద్ధమైన సరికొత్త వ్యవస్థను నడుపుతున్నారు. దూరదఅష్టితో రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దుతూనే, సామాన్యుడి కడుపు నింపే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం వల్లే చంద్రబాబు నాయుడు కోట్ల మంది తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వతమైన స్థానాన్ని సంపాదించుకున్నారు.

### దేశ రాజకీయాల్లో మేటి నేత

నారా చంద్రబాబు నాయుడు కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమైన నాయకుడు కాదు; నాలుగు దశాబ్దాలుగా దేశ రాజకీయాలను శాసించిన, ప్రభావితం చేసిన అత్యంత మేటి నేత. భారతదేశ రాజకీయ చరిత్రలో ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యతను పెంచడంలోనూ, కేంద్రంలో స్థిరమైన ప్ర భుత్వాల ఏర్పాటులోనూ ఆయన పోషించిన పాత్ర అద్వితీయం. ఆయనను దేశ రాజకీయాల్లో అగ్రగామిగా నిలిపిన ముఖ్యమైన ఘట్టాలు మరియు అంశాలీవిధంగా వున్నాయి. 1990ల కాలంలోనే జాతీయ రాజకీయాల్లో చంద్రబాబు అత్యంత కీలక శక్తిగా ఎదిగారు. నాటి యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాల ఏర్పాటులో (1996-1998) కన్వీనర్‌గా ఆయన కీలక పాత్ర పోషించారు. హెచ్.డి. దేవెగౌడ, ఐ.కె. గుజ్రాల్ వంటి వారు ప్రధానమంత్రులు కావడంలో ఆయన చక్రం తిప్పారు. వాజ్‌పేయి హయాంలో (1998-2004) కేంద్ర ప్రభుత్వానికి వెలుపల నుండి మద్దతు ఇస్తూ దేశ విధానాలను ప్రభావితం చేశారు. ఆ తర్వాత కూడా నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) లో అత్యంత సీనియర్ మరియు నమ్మకమైన భాగస్వామిగా కొనసాగుతున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల అనంతరం కేంద్రంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు నేతఅత్వంలోని తెలుగుదేశం పార్టీ అత్యంత బలమైన మిత్రపక్షంగా నిలిచింది. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి ఆయన జాతీయ స్థాయిలో అత్యంత శక్తివంతమైన రాజకీయ నేతలలో ఒకరిగా (టాప్-5 స్థానంలో) నిలిచారు. అంతర్జాతీయ స్థాయి 'రైసినా డైలాగ్ 2026' వంటి ప్రతిష్టాత్మక వేదికలపై ఆయన పాల్గొని సాంకేతికత, సరికొత్త పాలన మరియు భారతదేశ ఆర్థిక అవకాశాలపై దిశా నిర్దేశం చేశారు. 2026 లో ఆయన ప్రవేశ పెట్టిన దేశంలోనే మొట్టమొదటి "పాపులేషన్ కేర్ పాలసీ" జాతీయ స్థాయిలో ఒక కొత్త చర్చ కు తెరలేపింది. విద్యుత్ రంగ సంస్కరణలు, నూతన ఆర్థిక విధానాలు మరియు టెక్నాలజీ ఆ ధారిత పరిపాలనను దేశానికి పరిచయం చేసిన మొదటి తరం నేతలలో ఆయన ఒకరు. నేడు భారతదేశం ఐటీ హబ్‌గా ఎదగడానికి 30 ఏళ్ల క్రితం ఆయన వేసిన పునాదులే కారణమని దేశవ్యాప్తంగా రాజకీయ విశ్లేషకులు అంగీకరిస్తారు. దేశ అత్యున్నత పదవులైన ఇద్దరు రాష్ట్రపతుల (కె.ఆర్. నారాయణన్, ఏపీజే అబ్దుల్ కలాం) ఎంపిక ప్రక్రియలో మరియు ముగ్గురు ప్రధానమంత్రుల హయాంలో ఆయన వ్యూహాలు జాతీయ రాజకీయాల్లో మైలురాళ్ళుగా నిలిచాయి. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా జాతీయ నేతలు సైతం గౌరవించే సుదీర్ఘ రాజకీయ అనుభ వం, సంక్షోభాలను సైతం అవకాశాలుగా మార్చుకునే వ్యూహ చతురత చంద్రబాబు నాయుడును దేశ రాజకీయాల్లోనే ఒక అసాధారణ మరియు మేటి నేతగా నిలబెట్టాయి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి





# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

గురువారం 17-09-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 155 రూ॥ 6.00





# Chandrababu Naidu is an efficient and capable administrator




- He oversaw the construction of Cyber Towers, equipped with modern amenities.
- He holds the distinction of transforming Hyderabad into a global IT hub.
- He has worked with determination towards the development of Amaravati.
- He is one of the most influential leaders in the country.
- He is a visionary who introduced computer technology into governance.
- His 'Super Six' welfare schemes have received a positive reception.
- He is spearheading the construction of Amaravati with state-of-the-art facilities.
- He played a pivotal role in national politics during the 1990s.
- He played a key role in the selection of two Presidents of India.
- He earned a reputation as a brilliant strategist during the tenures of three Prime Ministers.

## He is credited with putting the then-united Andhra Pradesh on the global map in the IT sector.




**Hyderabad , NetiDhathri :** Andhra Pradesh Chief Minister Nara Chan drababu Naidu is reco gnized as a visionary leader and an efficient adminis trator. Having placed the then-united Andhra Pradesh on the global map through IT sector reforms, he is now playing a crucial role in building the new state of Andhra Pradesh. There are numerous examples highlighting Chandra babu Naidu's leade rship acumen and unique qualities. During his tenure as Chief Minister of the united state, he transformed Hyderabad into an international IT hub through the construction of HITEC City and earned praise from global giants like Bill Gates and Sundar Pichai. Following the bifurcation of Andhra Pradesh, he has been working with determination to develop the new capital, Amaravati, into a symbol of the Telugu people's self-respect and a centre for the state's economic growth. His hallmark is bringing governance closer to the people by integrating technology. Recently, the Andhra Pradesh government's "speed of governance" has become a topic of discussion at the national level. After achieving a spectacular victory in the 2024 elections and winning the public's trust, he assumed office as Chief Minister for the fourth time. Today, standing as one of the country's most powerful political leaders, he plays a pivotal role in both the central government and regional development. His leadership—characterized by a positive outlook, the vision to dream big, and the determination to turn those dreams into reality—serves as a great inspiration for today's youth.

### The Father of IT

The title "Father of IT" bestowed upon Nara Chandrababu Naidu is the result of three decades of immense hard work, visionary foresight, and remarkable achievements. The foundations he laid for the IT sector in the then-undivided Andhra Pradesh during the 1990s have fuelled the growth of the Telugu states' economies and propelled the advancement of Telugu people globally. A primary reason for this title is the construction of HITEC City. In the late 1990s, he developed the state-of-the-art "Cyber Towers" in Madhapur, transforming Hyderabad into a premier destination for the IT industry—a hub that subsequently evolved into "Cyberabad." In 1997, during a brief ten-minute meeting with Microsoft chief Bill Gates, he successfully convinced him of Hyderabad's potential through a compelling PowerPoint presentation. Consequently, Microsoft established its first international development center outside the United States in Hyderabad. The liberalized policies and robust infrastructure he implemented attracted global IT giants like Microsoft, Oracle, Google, and Dell to the city. Furthermore, to cultivate the skilled workforce required for the IT sector, he established the prestigious IIIT Hyderabad during his tenure, ensuring the availability of high-quality technical education. Chandrababu Naidu was one of the first Chief Ministers to introduce 'computer' technology into government administration—extending it beyond just IT companies—thereby accelerating service delivery to the common people. Building on this distinguished legacy, as the current Chief Minister of Andhra Pradesh, he is attracting massive investments from global giants like Google and laying the groundwork for a world-class Artificial Intelligence (AI) university in the state. People and analysts alike respectfully refer to him as the "Father of IT" because, three decades ago, he demonstrated that technology could drive revolutionary changes in society.

### The Vision of 'Navya Andhra Amaravati'

"Navya Andhra Amaravati" represents the highly prestigious and visionary dream project of Andhra Pradesh Chief Minister Nara Chandrababu Naidu. Following the state bifurcation in 2014—a time when the state lacked a capital city and basic infrastructure—this initiative was driven by a resolute determination to build a world-class global city for future generations, rather than settling for mere graphic concepts or idle dreams. Under his leadership, the construction of Amaravati is currently gaining fresh momentum and successfully crossing significant legal and technical milestones as it moves toward the 2026 target. Putting an end to the confusion surrounding the previous "three capitals" proposal, legislative recognition was secured in Parliament—through amendments to the Andhra Pradesh Reorganization Act—establishing Amaravati as the sole, permanent capital of Andhra Pradesh. In a move unprecedented in global history, farmers from the Krishna-Guntur region voluntarily handed over approximately 33,000 acres of land to the government, placing their trust in Chandrababu Naidu's vision and call to action. The current government has honored their sacrifice by extending the annual lease payment period from 10 to 15 years. A city featuring state-of-the-art infrastructure and eco-friendly design is being built based on the "Amaravati Integrated Master Plan 2.0," developed in partnership with the Singapore government. Having previously established Hyderabad as a hub for the IT sector, he is now laying the groundwork to transform Amaravati into India's first "Deep-Tech Capital." Initiatives are underway to bring the Quantum Valley Tech Park and a prestigious BITS Pilani campus to the region, in collaboration with entities such as IBM, TCS, and organizations specializing in Artificial Intelligence (AI). Amaravati is taking shape as an eco-friendly city characterized by a pollution-free environment, underground cabling (eliminating utility poles), abundant greenery, and natural water bodies. Ninety-one projects worth approximately ¹ 56,000 crore, funded by the World Bank and the Asian Development Bank, are currently progressing at a rapid pace. Construction work on the iconic Secretariat towers, the Assembly building, the High Court, and the Seed Access Roads (E-3) is swiftly nearing the final stages. In Chandrababu Naidu's vision, Amaravati is not merely an administrative hub; it is a symbol of the self-respect of five crore Andhras and a primary engine for the state's economic growth.

### A Popular Leader

Nara Chandrababu Naidu is not merely an astute administrator but also a highly popular leader who deeply understands the joys and struggles of the people. A distinctive feature of his political journey—spanning over four decades—is his ability to weather numerous challenges and return to public service even stronger each time, backed by the support of the people. Several key factors have established him as an eminent and popular leader. Having constantly fought for the people while accepting political ups and downs as a natural part of the process, he was rewarded with a historic, landslide victory in the 2024 elections. This triumph stands as a testament to the unwavering faith the common people place in him as he assumes the role of Chief Minister for the fourth time. Balancing Welfare and Development: People recognize Chandrababu Naidu not only as a leader who championed IT and infrastructure but also as a champion of the poor. The "Super Six" welfare schemes he introduced are currently bringing financial security to people's lives. Through the "NTR Bharosa" pension scheme, he set a national record by directly transferring thousands of crores of rupees to the elderly, persons with disabilities, and widows to ensure their social security. Under the "Thalliki Vandanam" scheme, he is lighting the lamp of education in lakhs of families by directly depositing ¹ 10,090 crores into the bank accounts of mothers whose children attend school. He has prioritized the agricultural sector through the "Annadatha Sukhibhava" scheme, providing up to ¹ 20,000 in annual financial assistance to farmers for cultivation expenses. Regarding women's empowerment, he has won a special place in women's hearts by providing free bus travel (Stree Shakti) and distributing free gas cylinders under the "Deepam" scheme. He has also satisfied the hunger of lakhs of people by relaunching "Anna Canteens," which provide quality, delicious meals to the poor, workers, and the hungry for just ¹ 5. To make government services more accessible, he is leveraging technology to deliver nearly 878 services directly to people's mobile phones via "WhatsApp Governance"—an initiative already utilized by over ten million people, reflecting the immense public support for his administration. A novel, democratic system is being operated—leveraging Artificial Intelligence (AI) and Real-Time Governance (RTG)—to directly gauge public satisfaction levels and ensure the immediate resolution of any issues. Chandrababu Naidu has secured an enduring place in the hearts of millions of Telugu people by effectively implementing welfare schemes that sustain the common man, all while shaping the state's future with visionary foresight.

### A Stalwart in National Politics

Nara Chandrababu Naidu is not a leader confined merely to Andhra Pradesh; he is a preeminent figure who has influenced and shaped national politics for four decades. His role in elevating the significance of regional parties within India's political landscape and in facilitating the formation of stable governments at the Centre has been remarkable. Key milestones and factors that established him as a frontrunner in national politics include the following: Chandrababu emerged as a pivotal force in national politics during the 1990s. He played a crucial role as the convener during the formation of the United Front governments (1996–1998), orchestrating the events that led to leaders like H.D. Deve Gowda and I.K. Gujral becoming Prime Ministers. During the Vajpayee era (1998–2004), he influenced national policies by extending support to the central government from the outside. Subsequently, he has continued to serve as a highly senior and trusted partner within the National Democratic Alliance (NDA). Following the 2024 Lok Sabha elections, the Telugu Desam Party, led by Chandrababu Naidu, emerged as a formidable ally within the coalition government formed at the Centre. Working alongside Prime Minister Narendra Modi to steer the nation toward progress, he established himself as one of the country's most powerful political leaders—ranking among the top five. He participated in prestigious international forums like the 'Raisina Dialogue 2026,' where he provided strategic direction regarding technology, innovative governance, and India's economic prospects. The "Population Care Policy" he introduced in 2026—the first of its kind in the country—sparked a significant national discourse. He was among the pioneering leaders who introduced power sector reforms, new economic policies, and technology-driven governance to the nation. Political analysts across the country acknowledge that the foundations he laid three decades ago were instrumental in India's rise as a global IT hub. His strategic contributions during the selection processes for two Presidents (K.R. Narayanan and A.P.J. Abdul Kalam) and during three Prime Ministers stand as milestones in National politics. His vast political experience—commanding respect from national leaders whether in power or in opposition—combined with a strategic acumen that turns crises into opportunities, has established Chandrababu Naidu as an extraordinary and pre-eminent leader in Indian politics.




నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

గురువారం 17-09-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 155 రూ॥ 6.00


## నీ ఆస్తులు.. మా ఆస్తుపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం! రేవంత్.. నువ్వు సిద్ధమా?

- ధరణి నుంచి భూభారతి వరకు అక్రమాలపై దర్యాప్తు చేయిద్దాం
- నీది..నాది లేకుండా నిజాలు నిగ్గుతేల్చుకుందాం: హరీశ్‌రావు

12 లో



# కేసీఆర్ ఫాంహౌసుపై 'భూస్వాధీనం' ఆదేశం

### తక్షణం నోటీసులు.. 30 రోజుల్లో విచారణ పూర్తి చేయాలి

- 700 ఎకరాలపై కలెక్టర్‌కు సీఎం కీలక ఆదేశాలు
- భూమి స్వాధీనం చేసి పేదలకు పంపిణీ చేస్తాం
- ఎస్సీలను యజమానులుగా చేస్తాం: రేవంత్
- కేసీఆర్ కుటుంబ భూముల వివరాలను సభలో వెల్లడించిన సీఎం

హైదరాబాద్, నేటిధాత్రి:
ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ భూముల వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ఆదేశాలు జారీ చేశారు. కేసీఆర్‌కు తక్షణమే నోటీసులు ఇచ్చి భూములపై విచారణ చేపట్టాలని, 30 రోజుల్లో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విచారణలో అక్రమంగా ఉన్న భూములు తేలితే వాటిని స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేస్తామని సీఎం ప్రకటించారు. ఈ భూములకు ఎస్సీలను యజమానులుగా చేస్తామని తెలిపారు.

### కేసీఆర్ కుటుంబ భూములపై ఆరోపణలు

కేసీఆర్ కుటుంబం వద్ద ఉన్న భూముల వివరాలను కూడా రేవంత్‌రెడ్డి సభలో ప్రస్తావించారు. కల్వకుంట్ల కుటుంబానికి మొత్తంగా 440 ఎకరాల భూమి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు, కవిత తదితర కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న భూముల వివరాలను సభలో వెల్లడించారు. ఈ భూములపై ప్రభుత్వం విచారణ చేపడుతుందని తెలిపారు.

### కేటీఆర్, హరీశ్‌రావుపైనా ఆరోపణలు

సత్యం కంప్యూటర్స్ కుంభకోణానికి సంబంధించిన భూముల్లోనే కేటీఆర్ ఫాంహౌస్ ఉందని సీఎం ఆరోపించారు. సిద్దిపేట మున్సిపాలిటీ నిధులతో హరీశ్‌రావు ఫాంహౌస్‌కు రోడ్లు వేయించారని, సాగునీటి కోసం సేకరించిన భూమిలోనే ఆయన ఫాంహౌస్ ఉందని ఆరోపించారు. హైదరాబాద్ బాలానగర్‌లో 120 ఎకరాల భూమిని హరీశ్‌రావు కుటుంబ సభ్యులు ఆక్రమించుకున్నారని కూడా పేర్కొన్నారు.

### ధరణి పేరుతో భూదోపిడీ: సీఎం

తెలంగాణ ఉద్యమం, ధరణి వ్యవస్థను అడ్డుపెట్టుకుని గత ప్రభుత్వ హయాంలో భూముల వ్యవహారంలో అక్రమాలు జరిగాయని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 22-ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో వివరణ ఇచ్చింది. మరోవైపు, ప్రభుత్వం చెబుతున్న భూవివరాలపై న్యాయ విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.



## ఓటుకు నోటు కేసుపై సుప్రీంకోర్టులో విచారణ

- రేవంత్‌రెడ్డి, సండ్ర పిటిషన్లపై వాదనలు
- ఏసీబీకి విచారణాధికారం లేదన్న పిటిషనర్ల వాదన
- కేసు ఎన్నికల వ్యవహారమని అభ్యర్థన
- తదుపరి విచారణ తేదీ ఖరారు కానుంది

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తమపై నమోదైన ఏసీబీ కేసు చెల్లదని, ఇది ఎన్నికలకు సంబంధించిన వ్యవహారమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదించారు. విచారణ ముగియగా తదుపరి తేదీని రిజిస్ట్రీ ఖరారు చేయనుంది.

## ఎల్బీనగర్ 118 జీవో సమస్యకు త్వరలో పరిష్కారం



- అసెంబ్లీలో సీఎం రేవంత్ హామీ
- ప్రభుత్వ భూముల్లో ఇళ్లు, లేఅవుట్ల క్రమబద్ధీకరణ
- 22ఏ సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ
- నిషేధిత జాబితాపై కొత్త విధానం.. అభ్యంతరాలకు 15 రోజుల అవకాశం

హైదరాబాద్, నేటిధాత్రి:
ఎల్బీనగర్ నియోజకవర్గంలోని 118 జీవో సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూముల్లో ఇళ్లు, లేఅవుట్లను క్రమబద్ధీకరిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 22ఏ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నిషేధిత జాబితాలో చేర్చే ముందు నోటీసులు ఇచ్చి, అభ్యంతరాలకు 15 రోజుల గడువు కల్పించేలా కొత్త విధానం తీసుకురానున్నట్లు చెప్పారు.

### ప్రతిపక్షం తీరుపై సీఎం రేవంత్ ఆగ్రహం

హైదరాబాద్, నేటిధాత్రి:
శాసనసభలో ప్రతిపక్షం వ్యవహరించిన తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అంశాలపై చర్చ జరగకుండా అడ్డుకునేందుకే కుట్ర చేశారని ఆయన ఆరోపించారు. సభాపతి ఆదేశాలను సభ్యులు గౌరవించాల్సిందేనని, సభా నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.



## బండారం బయటకొస్తుందని సస్పెన్షన్!

- సమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా డైవర్షన్ రాజకీయాలు
- టీషర్టులపై రూల్స్ అంటూ ద్వంద్వ ప్రమాణాలా?
- ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నిస్తే సస్పెన్షన్
- మొత్తం సెషన్‌కు ఎందుకు సస్పెండ్ చేశారు?: హరీశ్‌రావు

హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పే ధైర్యం లేక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అబద్ధాలు, అర్ధసత్యాలతో నిండిపోయాయని విమర్శించారు.
లోక్‌సభలో రాహుల్‌గాంధీ టీషర్ట్ ధరించి నిరసన తెలిపితే తప్పు లేదని, అదే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వస్తే తప్పుగా చెబుతున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. నిషేధిత పదాలు ఏమీ లేని టీషర్టులపై అభ్యంతరం ఎందుకని నిలదీశారు. నల్ల టీషర్టుల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించకుండా అడ్డుకున్న ఘటనపై ఇప్పటికే పలు వార్తా సంస్థలు నివేదించాయి.

### "హామీలపై ప్రశ్నిస్తే సస్పెన్షన్"


ఆరు గ్యారంటీల అమలు, వృద్ధులు-వితంతువులకు పెన్షన్లు, మహిళలకు ఆర్థిక సాయం, విద్యార్థులకు భరోసా కార్డు వంటి అంశాలపై ప్రశ్నించినందుకే తమను సభ నుంచి సస్పెండ్ చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేల విషయంలో జరిగిన ఘటనలపై విచారణ జరిపించాలని, సబితా ఇంద్రారెడ్డికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను కోరినా స్పందించలేదని ఆయన అన్నారు.

### "బండారం బయటపడుతుందని సస్పెండ్ చేశావ్"

సభలో ఉంటే ప్రభుత్వ వ్యవహారాలను, కుంభకోణాలను బయటపెడతామనే భయంతోనే తమను సస్పెండ్ చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ఒకరోజు సస్పెన్షన్ కాకుండా మొత్తం సమావేశాల కాలానికి ఎందుకు సస్పెండ్ చేశారని ప్రశ్నించారు. మరోవైపు, బీఆర్ఎస్ సభ్యులు సభలో రభస చేసి సస్పెన్షన్ వేటు వేయించుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నట్లు తాజా నివేదికలు చెబుతున్నాయి.



# ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనా... తిరుమల



### భక్తుల అనుభూతిని పెంచేలా 'ఎక్స్‌పీరియన్స్ సెంటర్'

- రూ.104 కోట్లతో ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం ప్రారంభం
- రిలయన్స్, భారత్ బయోటెక్ నుంచి 32 విద్యుత్ బస్సులు
- తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికీ రూ.2 లక్షల బీమా
- రాష్ట్రంలో 5 వేల శ్రీవారి ఆలయాల నిర్మాణమే లక్ష్యం: సీఎం చంద్రబాబు

తిరుమల, నేటిధాత్రి:
తిరుమలను పవిత్ర దివ్యక్షేత్రంగా, ఆధ్యాత్మికతకు ప్రపంచస్థాయి నమూనాగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. భక్తులకు మెరుగైన అనుభూతితో పాటు పర్యావరణ పరిరక్షణ, ఆధ్యాత్మికత, సేవాభావం, ఆధునిక సాంకేతికతను సమన్వయం చేస్తామని చెప్పారు. తిరుమల కొండల్లో 89.5 శాతం పచ్చదనం ఉందని, దాన్ని మరింత పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.
బుధవారం తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం ప్రారంభించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద ఏర్పాటు చేసిన భక్తుల అనుభూతి కేంద్రం, ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం, రిలయన్స్ ఫౌండేషన్, భారత్ బయోటెక్ అందించిన 32 విద్యుత్ బస్సులను ప్రారంభించారు. భక్తుల అనుభూతి కేంద్రంలో శ్రీవారికి నిర్వహించే నిత్య కైంకర్యాలు, పూజా కార్యక్రమాలతో పాటు తిరుమలలోని వివిధ ప్రాంతాలను త్రీడీ సాంకేతికత ద్వారా వీక్షించే అవకాశం కల్పించారు. వర్చువల్ రియాలిటీ ద్వారా దర్శన అనుభూతిని సీఎం స్వయంగా పరిశీలించారు.

### రూ.104 కోట్లతో ఎస్వీ మ్యూజియం ఆధునీకరణ

తిరుమల చరిత్ర, శ్రీవారి వైభవం, పురాణ గాథలు, శ్రీవారి పరిణయం తదితర అంశాలను భక్తులకు సులభంగా అర్థమయ్యేలా ఎస్వీ మ్యూజియాన్ని ఆధునీకరించారు. టీసీఎస్ ట్రస్ట్ రూ.104 కోట్లతో మ్యూజియాన్ని అభివృద్ధి చేసింది. వివిధ రాజులు శ్రీవారికి సమర్పించిన ఆభరణాల నమూనాలు, చారిత్రక వస్తువులు, కిరీటాలు, ఆభరణాల త్రీడీ నమూనాలను ప్రదర్శించారు. విశాల తెరపై కృత్రిమ మేధస్సు ఆధారిత దృశ్యాల ద్వారా శ్రీవారి పరిణయ విశేషాలను ప్రదర్శించారు.

### 32 విద్యుత్ బస్సులు ప్రారంభం

భక్తుల రాకపోకలకు వీలుగా రిలయన్స్ ఫౌండేషన్, భారత్ బయోటెక్ అందించిన 32 విద్యుత్ బస్సులను సీఎం ప్రారంభించారు. అనంతరం నారాయణగిరి సర్కిల్ నుంచి ఎస్వీ మ్యూజియం వరకు విద్యుత్ బస్సులో ప్రయాణించారు.

### ప్రతి భక్తుడికీ రూ.2 లక్షల బీమా

తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికీ బీమా సదుపాయం కల్పించాలని టీటీడీ నిర్ణయించిందని చంద్రబాబు తెలిపారు. ఎల్ఐసీతో కలిసి ఆధార్ ఆధారిత ఆన్‌లైన్ బీమా అమలు చేయనున్నట్లు చెప్పారు. తిరుమలలో దురదృష్టవశాత్తూ భక్తుడు మరణిస్తే రూ.2 లక్షల ఆర్థిక సాయం అందేలా బీమా వర్తిస్తుందని వెల్లడించారు.

### 5 వేల శ్రీవారి ఆలయాల నిర్మాణం

రాష్ట్రంలో శ్రీవాణి ట్రస్టు ద్వారా 5 వేల దేవాలయాల నిర్మాణం చేపడతామని సీఎం తెలిపారు. మారిషస్, న్యూజిలాండ్ వంటి దేశాల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణానికి డిమాండ్ ఉందని, దీనిపై ఆలోచిస్తున్నామని చెప్పారు. శ్రీవారి సేవకులను విద్య, వైద్య రంగాల్లోనూ వినియోగించుకునేలా కార్యాచరణ చేపడుతున్నామని వెల్లడించారు. టీటీడీ కార్యకలాపాలను ఆరు అంశాల్లో పునర్వ్యవస్థీకరిస్తామని స్పష్టం చేశారు.

## ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే

- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి అసత్య ఆరోపణలు
- తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత విమర్శ



హైదరాబాద్, నేటిధాత్రి:
తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న భూముల కంటే గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే సరెండర్ చేస్తానని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. 22ఏ భూములపై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి తన కుటుంబానికి భూములు ఉన్నట్లు ప్రస్తావించడంపై ఆమె స్పందించారు.

### అందరి భూములపై విచారణ చేయాలి

అసెంబ్లీలో సీఎం ప్రస్తావించిన వ్యక్తులందరి భూములపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని కవిత డిమాండ్ చేశారు. భూముల వివరాలపై నిజాలు నిగ్గుతేలాలంటే స్వతంత్ర దర్యాప్తు అవసరమన్నారు. నవీన్‌రావు, కొండల్‌రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, జగదీశ్‌రెడ్డి, రామేశ్వర్‌రావు, ప్రతిమ శ్రీనివాస్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, పైలెట్ రోహిత్‌రెడ్డి తదితరుల భూములపైనా విచారణ జరపాలని కోరారు.

### కుమ్మక్కు రాజకీయాలంటూ ఆరోపణ

తాను ఎప్పటి నుంచో చెబుతున్నట్టుగానే 'గుంపు మేస్త్రీ-గుంటనక్క' కలిసే ఉన్నారని కవిత ఆరోపించారు. ఇద్దరూ కలిసి ఈ వ్యవహారంపై డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. తన అఫిడవిట్‌లో పేర్కొన్న భూముల కంటే ఒక్క గజం అదనంగా ఉన్నట్లు తేలినా ఆ భూమిని ప్రభుత్వానికి అప్పగిస్తానని మరోసారి స్పష్టం చేశారు.

## చంద్రబాబు పాలనలో 'రెడ్‌బుక్' రాజ్యం!



- అంతర్జాతీయ స్థాయికి చేరింది.. ప్రజాస్వామ్యానికి ముప్పు
- రాజకీయ కక్షతోనే పోస్టులు బ్లాక్ చేస్తున్నారా?
- ఏపీ పోలీసుల తీరుపై మాజీ సీఎం జగన్ ఆగ్రహం

అమరావతి, నేటిధాత్రి:
చంద్రబాబు పాలనలో 'రెడ్‌బుక్ రాజ్యం' అంతర్జాతీయ స్థాయికి చేరిందని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. సోషల్ మీడియా పోస్టుల తొలగింపునకు ఏపీ పోలీసులు ఎక్స్‌కు పంపిన ఈమెయిల్‌లో తమను అమెరికా ఫెడరల్ దర్యాప్తు సంస్థగా పేర్కొన్నారని విమర్శించారు. ఇది నకిలీ గుర్తింపే కాకుండా ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిందన్నారు.

### పోలీసుల తీరుపై ప్రశ్నలు

రాజకీయ కక్షసాధింపులో భాగంగానే విమర్శకుల పోస్టులను తొలగిస్తున్నారా? అని జగన్ ప్రశ్నించారు. విదేశీ దర్యాప్తు సంస్థ పేరును దుర్వినియోగం చేయడం రాష్ట్ర, దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తుందన్నారు. విమర్శలను అణచివేయడం కాకుండా హామీల అమలు, రైతుల సమస్యలు, ఉద్యోగాలు, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు.

## మోదీ 25 ఏళ్ల ప్రజాసేవపై 'సేవా సంకల్ప్'

- రేపు వారణాసి సేవా యాత్రలో సీఎం చంద్రబాబు
- కాశీ విశ్వనాథుడిని దర్శించుకోనున్న సీఎం
- రుద్రాక్ష్ కేంద్రంలో సేవా యాత్రకు హాజరు
- ప్రజా భాగస్వామ్యం, సేవాభావమే లక్ష్యం

అమరావతి,నేటిధాత్రి:
ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ ప్రస్థానాన్ని పురస్కరించుకుని వారణాసిలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో సీఎం చంద్రబాబు గురువారం పాల్గొననున్నారు. వారణాసి-వాద్‌నగర్ సేవా యాత్రలో భాగంగా రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే కార్యక్రమానికి హాజరవుతారు. అంతకుముందు కాశీ విశ్వనాథుడిని దర్శించుకుంటారు. ప్రజా భాగస్వామ్యం, సేవాభావం, సామాజిక బాధ్యతను చాటడమే కార్యక్రమం లక్ష్యం.

# భూముల రీసర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. అశోక్ కుమార్...**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** టేకుమట్ల మండలం రామకిష్టాపూర్ గ్రామంలో కొనసాగుతున్న నాన్-కెడస్ట్రల్ భూముల రీసర్వే ప్రక్రియను రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. అశోక్ కుమార్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీసర్వే పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో చేపడుతున్న సర్వే విధానం, భూ రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సర్వే పనులను వేగవంతం చేయాలని సూచించారు. రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వే బృందాలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. భూముల సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించి, రికార్డుల్లో ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రీసర్వే అనంతరం రూపొందించే డిజిటల్ భూ రికార్డులు పక్కాగా, పారదర్శకంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, తహసీల్దార్ స్వరూపరాణి, రెవెన్యూ, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రుల సందర్భంగా డీజే ఆపరేటర్లకు కౌన్సెలింగ్

**సీఐ చెన్నూరి శ్రీనివాస్....**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు భూపాలపల్లి పట్టణ సీఐ చెన్నూరి శ్రీనివాస్ డీజే ఆపరేటర్లతో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జన ఊరేగింపు సమయంలో అధిక శబ్దంతో డీజేలు నిర్వహించరాదని, ప్రజలకు, వృద్ధులకు, చిన్నారులకు ఇతరులకు అసౌకర్యం కలిగించే విధంగా శబ్ద కాలుష్యానికి పాల్పడవద్దని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు పోలీసుల సూచనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించి అధిక శబ్దంతో డీజేలు నిర్వహించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు డీజే ఆపరేటర్లు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని భూపాలపల్లి పట్టణ సీఐ చెన్నూరి శ్రీనివాస్ కోరారు.

# విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, వైద్యులు, ఇంజనీర్లు కావాలి

**కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ...**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రీ-ప్రైమరీ పాఠశాలలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్య, మౌలిక వసతులను పరిశీలించారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాహనాలు ఏర్పాటు చేసుకుని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థుల ప్రవేశాలను దాదాపు 50 శాతం పెంచడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగేలా ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. వారి చదువు, భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పలువురు విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, వైద్యులు, ఇంజనీర్లు కావాలనే తమ ఆకాంక్షలను వెల్లడించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ లలిత, కొంపెల్లి గ్రామ సర్పంచ్ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయి గణేష్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని గణపతి నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు సుమారు 1500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషి మరువలేనిది

**ఏ సెప్టెంబర్ 17న తండాల్లో కృతజ్ఞతా కార్యక్రమాలు: గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి...**



**యాదాద్రి తుర్కపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ హయాంలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను గిరిజన సమాజం ఎప్పటికీ మరిచిపోదని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ గిరిజన సోదరుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు చేసిన కృషిని తెలంగాణ ప్రజలతో పాటు దేశ ప్రజలు కూడా మరిచిపోలేరన్నారు. గిరిజనుల సంక్షేమం, తండాల అభివృద్ధి, విద్య, ఉపాధి తదితర రంగాల్లో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలు గిరిజనుల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని ఆమె పేర్కొన్నారు. గిరిజన రిజర్వేషన్ బిల్లు అమలయ్యే రోజున రాష్ట్రంలోని వివిధ గిరిజన తండాల్లో కేసీఆర్ గిరిజనుల కోసం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 17న గిరిజన తండాల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహించి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గిరిజనుల కోసం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నట్లు గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గిరిజన సోదరులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

# మల్లమ్మ కుటుంబానికి 8వార్డ్ కౌన్సిలర్ ఆర్థిక సహాయం



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గుండ్లపల్లి 8వ వార్డుకు చెందిన పబ్బాల ఉప్పలయ్య గారి అక్క చిందం మల్లమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న 8వ వార్డు కౌన్సిలర్ పేరబోయిన సత్యనారాయణ యాదవ్ మల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించి, తనవంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, స్థానికులు పాల్గొని మల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి

**కలెక్టర్‌కు బీజేపీ నాయకుల వినతి...**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని కోరుతూ బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధులు బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని భావితరాలకు తెలియజేయడంతో పాటు అమరవీరుల త్యాగాలను గౌరవించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. తెలంగాణ విమోచన కమిటీ ఆధ్వర్యంలో 'తెలంగాణ సత్య సంకల్పాలు' పేరుతో ఏడు డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించడం, హైదరాబాద్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 'స్టాట్యూ ఆఫ్ లిబరేషన్--తెలంగాణ' ఏర్పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్--తెలంగాణ విమోచన మ్యూజియం నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో తెలంగాణ విమోచన స్మృతి కేంద్రం ఏర్పాటు చేయాలని, పాఠ్యపుస్తకాల్లో విమోచన చరిత్రతో పాటు అమరవీరుల జాబితాను చేర్చాలని, బైరాన్‌పల్లి, పరకాల వంటి గ్రామాల్లో విమోచన స్మారక స్థూపాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. విమోచన పోరాటానికి సంబంధించిన ప్రాంతాలను కలుపుతూ తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సిరికొండ శ్రీనివాస్, పొన్నాల తిరుపతిరెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దూమాల శ్రీకాంత్, వెంకటాపూర్ సర్పంచ్ మేడిశెట్టి బాలయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి, చందుర్తి మాజీ ఉపసర్పంచ్ చిర్రం తిరుపతి, బీజేపీ సీనియర్ నాయకులు మంద రాజేందర్, మల్లారం తిరుపతి, వంశీ, రేగుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం.. రైతాంగం తీవ్ర ఇబ్బందులు

**యాదాద్రి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి...**

**ఏ.ఐ.కె.ఎం.ఎస్. యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్...**



**యాదాద్రి ఆలేరు, నేటిధాత్రి:** ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఏ.ఐ.కె.ఎం.ఎస్. యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటల సాగు ప్రశ్నార్థకంగా మారిందని, ఇప్పటికే సాగు చేసిన పంటలకు సైతం తగినంత నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరులో ఏ.ఐ.కె.ఎం.ఎస్. ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బేజాడి కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను ప్రభుత్వం తక్షణమే పరిశీలించి యాదాద్రి భువనగిరి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువు ప్రభావిత రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు పంట నష్టపరిహారం చెల్లించి, అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ముఖ్యంగా లో-వోల్టేజ్ సమస్యను వెంటనే పరిష్కరించి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, లో-వోల్టేజ్ కారణంగా వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని తెలిపారు. యాదాద్రి జిల్లాలో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గంధమల్ల, బస్వాపూర్ ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బేజాడి కుమార్ డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే జిల్లాలోని అనేక ప్రాంతాలకు సాగునీరు అందే అవకాశం ఉందని, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవడంలో ఇవి కీలకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. రైతాంగాన్ని వర్షాభావం, కరువు, అప్పుల భారం, విద్యుత్, సాగునీటి సమస్యల నుంచి కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే సమగ్ర చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఏ.ఐ.కె.ఎం.ఎస్. ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలను కొనసాగిస్తామని బేజాడి కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్. జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య, ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్, చిరబోయిన రాజయ్య, బాల మల్లేష్, మోతిలాల్, రాఘవరెడ్డి, రామచంద్రు, గోపాల్ రెడ్డి, మురళి, పాకాల నరేష్, సరిత, మేకల వెంకటేష్, అన్రెడ్డి బాల్ రెడ్డి, మంకయ్య, అంజిరెడ్డి, మషయ్య తదితరులు పాల్గొన్నారు.


# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లల తల్లులు పౌష్టికాహారం తీసుకోవడం వలన పుట్టబోయే బిడ్డలు చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వారు సూచించారు మహాదేవపురం మండలం ఎడపల్లి గ్రామంలో సిడిపిఒ రాధిక సూపర్వైజర్ స్పందన ఆదేశాల మేరకు పోషణ మాస కార్యక్రమం నిర్వహించిన అంగన్వాడి టీచర్స్ జ్యోతి. లక్ష్మి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో అంగన్వాడీ కేంద్రాలలో జాతీయ పోషణ మాసం కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు. పోషణ మాస ప్రధాన ఉద్దేశ్యాలు గర్భిణులు బాలింతల సంరక్షణ గర్భిణులు, పాలిచ్చే తల్లులు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం. పిల్లల ఎదుగుదల చిన్న పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడం ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవడం. సమాజ భాగస్వామ్యం మన అంగన్వాడి మన బాధ్యత నినాదంతో అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి సమాజాన్ని భాగస్వామ్యం చేయడం లక్ష్యం వారు అన్నారు స్థానికంగా లభించే పోషక విలువలు గల ఆహార పదార్థాలు, తృణధాన్యాలు (మిల్లెట్స్) వాడకంపై అవగాహన సదస్సులునిర్వహించడం ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ ఆశా వర్కర్స్ అంజలి వెంకటమ్మ సిబ్బంది పాల్గొన్నారు

# సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరు

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు...**



**పరకాల, నేటిధాత్రి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ప్రజలు క్షమించరని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పరకాల పట్టణంలోని అమరధామంలో సాయుధ రైతాంగ పోరాట యోధుల స్మరణ కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ,సీపీఎం నాయకులు అమర వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుతో పాటు సీపీఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నిజాం పాలనలో కొనసాగిన దోపిడీ,పీడనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలు వీరోచిత పోరాటం సాగించారని తెలిపారు. సాయుధ రైతాంగ పోరాటం ద్వారా సుమారు 4 వేల గ్రామాలను విముక్తి చేసిన ఘనత కమ్యూనిస్టు ఉద్యమానిదని పేర్కొన్నారు. రైతులకు వేలాది ఎకరాల భూములు పంచడంతో పాటు వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా పోరాటం సాగించామని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంతో ప్రత్యక్ష సంబంధం లేని బీజేపీ ప్రస్తుతం ఆ ఉద్యమ చరిత్రను తనదిగా చూపించుకునేందుకు ప్రయత్నిస్తోందని నాయకులు విమర్శించారు. తెలంగాణ విమోచన కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించే విషయంలో బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేయడం చారిత్రక అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆదరి శ్రీనివాస్,తోట బిక్షపతి,దుప్పటి సాంబయ్య,సీపీఎం నాయకులు బొట్ల చక్రపాణి,శ్రీకాంత్,బొచ్చు కళ్యాణ్,బొచ్చు ఆదాం,ఈశ్వర్,బొజ్జ హేమంత్,సీపీఐ నాయకురాలు ఉమా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**దామెర ఆర్ఐ రాధాకృష్ణకు బీజేపీ నాయకుల వినతి...**



**పరకాల, నేటిధాత్రి:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని కోరుతూ బీజేపీ దామెర మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విమోచన పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకునేలా సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. తెలంగాణ చరిత్ర,విమోచన పోరాట విశేషాలను భావితరాలకు తెలియజేసే విధంగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామాల్లోనూ కార్యక్రమాలు నిర్వహించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన వీరుల సేవలను స్మరించుకోవడం,వారి త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయడం అవసరమని నాయకులు తెలిపారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ చరిత్రకు తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి సూర చందర్,మండల కార్యదర్శి మెరుగు శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు కొత్తపెల్లి శివ,అన్నబోయిన రోహిత్,జక్కుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి....**

**తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్...**

**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాష్ట్రంలోని విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించారని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం మాత్రం విద్యార్థుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి వద్దే ఉన్నందున సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి అని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్, ఆరెల్లి వినయ్, బల్యాల ప్రవీణ్, చెట్టిపెల్లి హరీశ్, కోడం వెంకటేష్, శశి, కె. మణిశర్మ, కె. యశ్వంత్, కె. సాయి తేజ, డి. వరుణ్, వివేక్, రిషి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నీలపల్లి లక్ష్మీ మృతికి గొంగిడి సునిత సంతాపం



**యాదాద్రి ఆలేరు, నేటిధాత్రి:** ఆలేరు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నీలపల్లి కవిత గారీ మాతృమూర్తి నీలపల్లి లక్ష్మి గారు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి గారు వారి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా నీలపల్లి లక్ష్మి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. లక్ష్మి గారి మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని, ఈ విషాద సమయంలో వారికి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆలేరు పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నీలపల్లి లక్ష్మి గారికి నివాళులర్పించారు.

# నర్సంపేట ప్రెస్ క్లబ్ ఆడ్ హాక్ కమిటీ ఎన్నిక.



**కన్వీనర్ గా ఆనందరావు,కో కన్వీనర్లుగా మరో నలుగురు...**

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట ప్రెస్ క్లబ్ ఆడ్ హాక్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. బుధవారం నర్సంపేట పట్టణంలోని పద్మశాలి గార్డెన్ లో మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. నర్సంపేట ప్రెస్ క్లబ్ ఎన్నిక కోసం జర్నలిస్టుల అభివృద్ధి కోసం జరిగిన సమావేశంలో పలు విధాలుగా చర్చించారు. ప్రెస్ క్లబ్ ఎన్నిక విధివిధానాలు బైలా రూపొందించడానికి కోసం అలాగే ఎన్నికల నిర్వహణ పట్ల గత కమిటీ అధ్యక్షతన నూతన ప్రెస్ క్లబ్ ఆడ్ హాక్ కమిటీని ఏర్పాటు చేయగా కన్వీనర్ తో పాటు మరో నలుగురు కోకన్వీనర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన ప్రెస్ క్లబ్ అడ్ హాక్ కమిటీ కన్వీనర్ గా కలువల ఆనందరావు, కో కన్వీనర్లుగా పోడేటి అశోక్, వంచే రాజేందర్ రెడ్డి, వడ్లకొండ రాజ్ కుమార్ గౌడ్,ఊరటి రాజులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మాజీ అధ్యక్షులు కామగోని శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెస్ క్లబ్ కార్యదర్శి అబ్బు వెంకట్ రెడ్డి, కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, జర్నలిస్టులు రడం శ్రీనివాస్ గౌడ్,కుండె సురేష్, కారుబోతుల విజయ్ కుమార్ గౌడ్, గొడిశాల సదానందం గౌడ్, బుర్ర వేణు గౌడ్,మేర్గు మోహన్, వడ్లకొండ పవిత్రన్ గౌడ్, ముత్తోజు కిరణ్, ఎర్రబెల్లి విద్యాసాగర్,ఆగారపు స్వామి, మహాదేవుని జగదీష్, కందుల శ్రీనివాస్ గౌడ్,గాదం రవి, పిట్టల కుమార్, జట్టబోయిన సాంబమూర్తి, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, పొనుగంటి స్వామి, ప్రసాద్ రెడ్డి,మధు, నరసింహారెడ్డి, ఇబ్రహీం, వెంకటనారాయణ గౌడ్, ప్రదీప్,రాము, మురళీధర్, చంద్రమౌళి, దిలీప్, అనిల్, శ్రీకాంత్, ఎల్లాగౌడ్, రాజు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలు, రహదారి ,మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

**▸▸రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా...**



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** రామకృష్ణాపూర్ పట్టణ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ జాడి శ్రీధర్, మందమర్రి సిఐ పర్స రమేష్ లు సిపి అంబర్ కిషోర్ ఝా కు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. సిపి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ తో కలిసి స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, 5ఎస్ విధానం అమలుపై అధికారులకు సూచనలు చేశారు. స్టేషన్‌లో నమోదవుతున్న నేరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలు, పెట్రోలింగ్‌పై వివరాలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులు, బాధితులతో మర్యాదగా వ్యవహరించి వారి సమస్యలను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. హైవే, రైల్వేస్టేషన్, కొత్త కాలనీల నేపథ్యంలో శాంతిభద్రతలు, రహదారి, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రైలు, రోడ్డు మార్గాల్లో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు నిఘా పెంచాలని సూచించారు. కొత్త కాలనీల్లో వృద్ధుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ బ్లూకోట్స్ సిబ్బంది క్రమం తప్పకుండా పర్యటించాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ నిర్వహణ బాగుందని అభినందిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలు, రహదారి ,మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.




రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** రామకృష్ణాపూర్ పట్టణ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ జాడి శ్రీధర్, మందమర్రి సిఐ పర్స రమేష్ లు సిపి అంబర్ కిషోర్ ఝా కు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. సిపి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ తో కలిసి స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, 5ఎస్ విధానం అమలుపై అధికారులకు సూచనలు చేశారు. స్టేషన్‌లో నమోదవుతున్న నేరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలు, పెట్రోలింగ్‌పై వివరాలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులు, బాధితులతో మర్యాదగా వ్యవహరించి వారి సమస్యలను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. హైవే, రైల్వేస్టేషన్, కొత్త కాలనీల నేపథ్యంలో శాంతిభద్రతలు, రహదారి, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రైలు, రోడ్డు మార్గాల్లో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు నిఘా పెంచాలని సూచించారు. కొత్త కాలనీల్లో వృద్ధుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ బ్లూకోట్స్ సిబ్బంది క్రమం తప్పకుండా పర్యటించాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ నిర్వహణ బాగుందని అభినందిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయం గణపతి వద్ద మహా అన్నప్రసాద వితరణ



**నర్సంపేట, నేటిధాత్రి:** గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో పోచమ్మ యువ యూత్, గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద బుధవారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహా అన్నప్రసాద దాత కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు, గణపతి మండపం స్టేజి దాత దేవేందర్ రాంబాబు మౌనిక దంపతులు స్థానిక కౌన్సిలర్, గణపతి విగ్రహ దాత హనుమకొండ శ్రీధర్ తో కలిసి ప్రారంభించారు. ముందుగా పోచమ్మ యువ యూత్, గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాస్, రాజిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, రాగం నరేందర్, మహాదేవుని జగదీష్, సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ పంచాయతీ సభ కరపత్రాల ఆవిష్కరణ



**నర్సంపేట, నేటిధాత్రి:** ఈ నెల 27న హన్మకొండ హంటర్ రోడ్ లోని డీ-కన్వెన్షన్ లో నిర్వహించనున్న 'ఎవరి కులం ఎంతో.. వారికంత వాటా' బహిరంగ పంచాయతీ సభకు సంబంధించిన కరపత్రాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నర్సంపేట నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ సెంటర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రామగిరి యాదగిరి స్వామి, నర్సంపేట నియోజకవర్గ ఇన్ చార్జి ముంజాల రాజేందర్ గౌడ్, ఆటోల రాజు యాదవ్, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు సొల్లి సారయ్య, సంగాల శివకృష్ణ, జేఏసీ నర్సంపేట మండల కోఆర్డినేటర్, జిల్లా గౌరవ సలహాదారు గుంపుల మల్లయ్య, కాస రాజేందర్, ఎం.డి. పాషా, ఓదెల సురేష్, రామగిరి రవీందర్, కందికట్ల సురేష్, రామగిరి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 27న నిర్వహించనున్న బహిరంగ పంచాయతీ సభకు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మహిళలు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోబోటిక్స్‌పై విద్యార్థులకు శిక్షణ



**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్, హైదరాబాద్ సౌజన్యంతో రోబోటిక్ ప్రయోగాలపై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రోబోటిక్స్‌పై ప్రాథమిక అవగాహనతో పాటు ప్రయోగాత్మక శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకుని నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని అన్నారు. రోబోటిక్స్ భవిష్యత్‌లో ఉపాధి, పరిశోధన, ఆవిష్కరణలకు విస్తృత అవకాశాలు కల్పించే రంగమని పేర్కొన్నారు. వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ బైరి సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాల నుంచి 37 మంది విద్యార్థులను ఎంపిక చేసి శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. అదే సమయంలో మల్లంపల్లి మూడు ప్రభుత్వ పాఠశాలల్లో ఏవరెడీ రోబోటిక్ టీమ్ ద్వారా 165 మంది విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పించినట్లు వివరించారు. కార్యశాలలో విద్యార్థులు బృందాలుగా ఏర్పడి 21 రకాల రోబోటిక్ ప్రయోగాలను నిపుణులు ప్రత్యక్షంగా ప్రదర్శించడంతో పాటు విద్యార్థులతో స్వయంగా చేయించారు. సెన్సార్లు, మోటార్లు, ఎలక్ట్రానిక్ భాగాల వినియోగం, రోబోల నిర్మాణ సూత్రాలు, ఆర్డునో బోర్డుల ప్రోగ్రామింగ్, సాంకేతిక సమస్యలకు పరిష్కారాల రూపకల్పన తదితర అంశాలపై శిక్షణ అందించారు. శిక్షణ అనంతరం కళాశాలలో గతంలో శిక్షణ పొందిన విద్యార్థులతో కలిసి ప్రత్యేక ఏవరెడీ రోబోటిక్ టీమ్ ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ బైరి సత్యనారాయణ తెలిపారు. ఈ బృందం ద్వారా ఇతర కళాశాల విద్యార్థులతో పాటు సమీప ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా రోబోటిక్స్‌పై శిక్షణ, అవగాహన కల్పించే కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. సోహం అకాడమీ ట్రైనర్లు స్పందన, శశాంక్, సోను మాట్లాడుతూ రాబోయే కాలంలో రోబోటిక్స్‌లో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యం, కోడింగ్ సామర్థ్యం, టీమ్‌వర్క్, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో రోబోటిక్స్ విద్య కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు వర్క్‌షాప్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, డాక్టర్ ఆర్. రుద్రాణి, డాక్టర్ ఫూల్‌చందర్, ఎం. దివ్య, అడ్మిజరీ కమిటీ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ప్రచారం కాదు... ఉద్యోగాల లెక్క చెప్పాలి

**▸▸యువత చేతిలో నియామక పత్రాలు ఉండాలి. అనంతుల ఆంజనేయులు...**



**నడిగూడెం, నేటిధాత్రి:** నడిగూడెం మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమన్వయ సమితి కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు, జాబ్ మేళాలపై పలు ప్రశ్నలు లేవనెత్తారు. "యువత తమ భవిష్యత్తు కోసం, ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం, తమ హక్కుల కోసం గళమెత్తితే వారిపై కఠినంగా వ్యవహరించడం ఎందుకు?" అని ఆయన ప్రశ్నించారు. ప్రైవేట్ జాబ్ మేళాలు నిర్వహించే సమయంలో ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని పేర్కొంటూ, "ప్రైవేట్ జాబ్ మేళాలకు ఇంత ప్రాధాన్యత ఇస్తున్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై కూడా అదే స్థాయిలో దృష్టి పెట్టాలి. ఖాళీల భర్తీకి సంబంధించిన స్పష్టమైన నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం ప్రకటించాలి" అని డిమాండ్ చేశారు. జాబ్ మేళాలకు మా వ్యతిరేకత కాదు "మాకు జాబ్ మేళాలపై ఎలాంటి వ్యతిరేకత లేదు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రతి కార్యక్రమాన్ని స్వాగతిస్తాం. కానీ జాబ్ మేళా నిర్వహించడం మాత్రమే కాకుండా, అందులో ఎంతమందికి నిజంగా ఉద్యోగాలు వచ్చాయో ప్రజలకు చెప్పాలి" అని అనంతుల ఆంజనేయులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలను మాత్రమే చూపించి సమస్యను పక్కదారి పట్టించకుండా, ప్రభుత్వ ఖాళీల భర్తీపై కూడా ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరారు. గత జాబ్ మేళా వివరాలు వెల్లడించాలి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో గత సంవత్సరం నిర్వహించిన జాబ్ మేళాకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. జాబ్ మేళాలో ఎంతమంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు ఎన్ని కంపెనీలు పాల్గొన్నాయి ఎంతమంది అభ్యర్థులు ఎంపికయ్యారు ఎంతమందికి నియామక పత్రాలు అందించారు ఎంపికైన వారిలో ఎంతమంది వాస్తవంగా ఉద్యోగాల్లో చేరారు "జాబ్ మేళా అంటే ఫోటోలు, బ్యానర్లు, ప్రచారం మాత్రమే కాదు... యువత చేతిలో ఉద్యోగం, నియామక పత్రం ఉండాలి. మాటలు కాదు... ఉద్యోగాల లెక్క చెప్పాలి. ప్రచారం కాదు... నియామక పత్రాలు చూపించాలి" అని అనంతుల ఆంజనేయులు అన్నారు. 19వ తేదీ కోదాడ జాబ్ మేళాకు ముందే గత జాబ్ మేళా లెక్క చెప్పాలి కోదాడలో ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న జాబ్ మేళా కార్యక్రమానికి ముందు, గతంలో హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థుల సంఖ్య, వారికి అందించిన నియామక పత్రాలు, ఉద్యోగాల్లో చేరిన వారి వివరాలను ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. "కొత్త జాబ్ మేళా నిర్వహించే ముందు పాత జాబ్ మేళా ఫలితాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. ఎన్ని కంపెనీలు వచ్చాయి? ఎంతమంది ఎంపికయ్యారు? ఎంతమందికి నియామక పత్రాలు ఇచ్చారు ఎంతమంది ఉద్యోగాల్లో చేరారు? ప్రజలకు పూర్తి లెక్క చెప్పాలి" అని అన్నారు. హుజూర్‌నగర్--కోదాడ యువతకు సమాధానం చెప్పాలి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్నో సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా, ఎంపీగా, ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్నారని పేర్కొంటూ, హుజూర్‌నగర్ ప్రాంతంలోని పరిశ్రమల్లో, ముఖ్యంగా సిమెంట్ పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించారో వివరించాలని అనంతుల ఆంజనేయులు డిమాండ్ చేశారు. "యువతకు కావాల్సింది జాబ్ మేళా ప్రచారం కాదు... స్థిరమైన ఉద్యోగ అవకాశాలు. ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు, పారదర్శక నియామక ప్రక్రియ, చివరకు చేతిలో నియామక పత్రం కావాలి" అని అన్నారు లస్కర్ ఉద్యోగాలపై కూడా స్పష్టత ఇవ్వాలి లస్కర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఒక ఏజెన్సీ ద్వారా ఒప్పందం కుదుర్చుకుని, ఒక్కొక్కరి నుంచి ?2 లక్షల నుంచి ?2.80 లక్షల వరకు వసూలు చేశారనే ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని అనంతుల ఆంజనేయులు పేర్కొన్నారు. "ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు పూర్తి వివరాలను వెలుగులోకి తీసుకురావాలి. నిరుద్యోగ యువత డబ్బులు చెల్లించి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నట్లయితే వారి సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలి" అని డిమాండ్ చేశారు. "మాటలు కాదు... ఉద్యోగాల లెక్క చెప్పండి. ప్రచారం కాదు... నియామక పత్రాలు చూపించండి. జాబ్ మేళా నిర్వహించామని చెప్పడం కాదు... ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో వెల్లడించండి. నిరుద్యోగ యువతకు సమాధానం చెప్పండి." అని అనంతుల ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్, యాలగొండ నాగేశ్వరరావు, మాజీ మైనార్టీ నాయకులు ఎస్కే జలీల్, మండల ఉపాధ్యక్షుడు దున్న రవి, మైనార్టీ నాయకులు ఎస్కే గౌస్, ఎస్కే మౌలానా, దున్న ప్రవీణ్, మండల యూత్ నాయకులు మేకల వీరబాబు, చిత్తలూరి రవి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి

**▸▸ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్...**



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేసేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లు డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా రామకృష్ణాపూర్ సూపర్‌బజార్‌లో ఏఐటీయూసీ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ప్రారంభించారు. అనంతరం యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా రైతులు, కూలీలు, మహిళలు, సామాన్య ప్రజలు సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో కీలక అధ్యాయమన్నారు. రైతులకు భూమి, వెట్టిచాకిరీ నిర్మూలన, సామాజిక న్యాయం కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన ఈ పోరాటంలో పలువురు ప్రాణత్యాగాలు చేశారని తెలిపారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, సుదర్శన్, మిట్టపెల్లి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎం.డి. అక్బర్ అలీ, బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, నాయకులు, కౌన్సిలర్లు కొడగాని సాంబయ్య, మద్దెల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన దళిత ప్రజా సంఘాల నాయకులు..



**చిట్యాల, నేటిధాత్రి:** నూతనంగా ఇటీవల చిట్యాల సీఐ గా బాధ్యతలు స్వీకరించిన వై. సతీష్ నిబుధవారం రోజున టేకుమట్ల దళిత ప్రజా సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు సీఐ గారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలుకటి రాజయ్య, శాస్త్రాల తిరుపతి, ఆరకోండ రాజయ్య, రేణుకుంట్ల రాము, బొజ్జపెల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..

# మంచిర్యాలలో వేదలెక్స్ ఆయుర్వేదిక్ స్టోర్ ప్రారంభం

**▸▸ప్రజలకు అందుబాటులో వివిధ రకాల ఆయుర్వేద ఉత్పత్తులు...**



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా కేంద్రంలో చిలుకూరి సత్యవతి--సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదలెక్స్ ఆయుర్వేదిక్ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్కార్పియన్ స్టార్ అశ్విని రెడ్డి--సాయి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భీమాగోని



శేఖర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఆయుర్వేద ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమన్నారు. వేదలెక్స్ స్టోర్‌లో గృహ సంరక్షణ, వ్యక్తిగత సంరక్షణ, సౌందర్య సంరక్షణ, వ్యవసాయం, పశుసంరక్షణ, ఆహార సంరక్షణ తదితర విభాగాలకు సంబంధించిన వివిధ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయుర్వేద విధానాలపై ప్రజల్లో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో నాణ్యమైన ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేస్తూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మంచిర్యాల పరిసర ప్రాంతాల ప్రజలు స్టోర్‌ను సందర్శించి అందుబాటులో ఉన్న ఉత్పత్తుల వివరాలను తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేగా స్టార్ రమ్యకృష్ణ, షూటింగ్ స్టార్ సౌజన్య, బూస్టర్ శ్రీ భీమాగోని శేఖర్, చిలుకూరి వేణు-శ్రీహిత మంచిర్యాల టీం లీడర్స్ రాజేశ్వరి, కవిత, భాగ్య, సృజన--ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి సన్నిధిలో మహా అన్నదానం

**▸▸శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్ వారి మహా అన్నదాన కార్యక్రమం...**



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్ర విలేజ్ శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్ యజమానులు చిలుముల షర్మిల మహేష్, చిలుముల నరేష్, అన్నదమ్ములు తమ రైస్ మిల్ ఆవరణలో మహా గణనాథుడిని భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకునే భాగంలో గురువారం మహా అన్నదాన కార్యక్రమం ఆ కుటుంబం భక్తిశ్రద్ధలతో చేపట్టారు. గణనాథుడి మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమం దిగ్విజయంగా జరిగేలా రైస్ మిల్ ఓనర్లు సుమారు 500 మంది భక్తులకు అన్నప్రసాదాలు అందించి ఆ గణనాథునిపై భక్తిని చాటుకున్నారు. స్వామివారి సేవలో అన్నపూర్ణ దేవి రూపమై నిలిచిన అన్నదాత దాతృత్వం 500 మందికి పైగా భక్తుల ఆకలి తీర్చి తన దాతృత్వాన్ని చాటుకున్న రైస్ మిల్ యజమానులను అన్నదాత వదాన్యుడు, సామాజిక దాతృత్వ శిఖరం అని ఈ అన్నదాన కార్యక్రమం విజయవంతం చేసిన భక్తులు ప్రశంసించడం జరిగింది.

# కుందారం పీహెచ్‌సీలో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

**▸▸వైద్య సేవలు, టీకాల నిల్వలపై పరిశీలన.. ముందస్తు చర్యలకు ఆదేశాలు..**



**జైపూర్, నేటిధాత్రి:** కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, క్షయ వ్యాధి నియంత్రణకు చేపడుతున్న చర్యలపై వైద్యులు, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు సంరక్షణలో భాగంగా 100 శాతం గర్భిణుల నమోదు, పూర్తి స్థాయిలో టీకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ల నిల్వలను పరిశీలించి అన్ని రకాల టీకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉప కేంద్రాల్లో అవసరమైన టీకాలు అందుబాటులో లేని సందర్భంలో సంబంధిత ఆరోగ్య కేంద్రం నుంచి తెప్పించి వినియోగించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. వాతావరణ మార్పుల కారణంగా జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సర్పంచులు, మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ వ్యాధుల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యాధుల ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, ఇతర పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యాధులపై అవగాహన కల్పించాలని వైద్యులను ఆదేశించారు. ఈ వారంలో నిర్వహిస్తున్న పోషణ అభియాన్, ప్రపంచ రోగి భద్రత దినోత్సవం కార్యక్రమాల సందర్భంగా రోగులు, వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలపై డీఎంహెచ్ఓ సంతృప్తి వ్యక్తం చేశారు. రోజువారీగా ఈ-ఔషధి కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని, టెలి-మానస్ ద్వారా మానసిక ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళా ఆరోగ్య క్లినిక్ సేవలను కూడా పరిశీలించారు. పాము కాటు, కుక్క కాటు తదితర అత్యవసర పరిస్థితులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ నరేందర్ రాథోడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, హెచ్ఈఓ రాంబాబు, వైద్యులు డాక్టర్ రవి, భారతి, జయమ్మ, నాగమణి, మక్బుల్ సాదిక్, రవి, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలతోనే తెలంగాణకు విముక్తి.



**కోదాడ, నేటిధాత్రి:** నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే తెలంగాణకు విముక్తి లభించింది అని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య పేర్కొన్నారు.. బుధవారం కోదాడ ఎమ్మెస్ కళాశాలలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.. ఎంతోమంది కమ్యూనిస్టు నేతలు తమ జీవితాలను తృణప్రాయంగా యించి నైజామునకు వ్యతిరేకంగా చేసిన పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. అమరుల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని వారు పిలుపునిచ్చారు.. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకుల దుశ్చర్యలను ఖండిస్తూ ఉద్యమించాలని వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో వేదిక సభ్యులు నాగమణి రామ నరసయ్య స్వామి జి ఎల్ ఎన్ రెడ్డి హరికిషన్ రావు అప్పి రెడ్డి ఎస్ఎస్ రావు వేదిక సభ్యులు పాల్గొన్నారు

# ఓజోన్ పొర పరిరక్షణపై అవగాహన




**పరకాల, నేటిధాత్రి:** ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓజోన్ పొర పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓజోన్ పొర క్షీణతకు కారణాలు, దాని వల్ల కలిగే దుష్పరిణామాలు, నివారణ చర్యలను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ చెట్ల పెంపకాన్ని విస్తృతం చేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. రిఫ్రిజిరేటర్లు, ఏసీల వినియోగంలో పొదుపు పాటించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ అశోక్ అలీషాల ఓజోన్ పొర క్షీణతతో మానవాళి, జీవరాశులకు ఎదురయ్యే ముప్పులను వివరించారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి. రామకృష్ణ గ్లోబల్ వార్మింగ్‌తో పర్యావరణ వ్యవస్థల్లో వస్తున్న మార్పులను వివరించారు. కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ జగదీష్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులతో ఓజోన్ పొర పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యం.

- రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశానికి నూతన దిశ: నీలం మధు..
- దేశ ఐక్యత కోసం కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సుదీర్ఘ పాదయాత్ర చేపట్టడం అభినందనీయం..
- 1,500 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర పూర్తి చేసిన కాటూరి వెంకటేశ్వర్లుకు పటాన్‌చేరులో ఘన స్వాగతం..
- పాదయాత్రలో పాల్గొని ముత్తంగి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నీలం..





**పాటన్‌చేరు, నేటిధాత్రి:** భారతదేశం కోసం ఎన్నో త్యాగాలు చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పాటుపడుతున్న గాంధీ కుటుంబం వారసుడు రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పాదయాత్ర చేపట్టడం గొప్ప విషయమని ప్రతి కార్యకర్త రాహుల్ ను ప్రధాని చేసేందుకు కృషి చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. దేశ ఐక్యత, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి లక్ష్యంగా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కొనసాగుతున్న జాతీయ పాదయాత్ర బుధవారం పటాన్‌చేరు నియోజకవర్గానికి చేరుకుంది. ప్రకాశం జిల్లాకు చెందిన న్యాయవాది, సామాజిక కార్యకర్త కాటూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ పాదయాత్రకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముత్తంగి పుట్టి రింగ్ రోడ్ వద్ద ఘన స్వాగతం పలికారు అక్కడి నుంచి ముత్తంగి డివిజన్ పరిధిలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాటూరి వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించి అభినందించారు. కాటూరి వెంకటేశ్వర్లు గత జూన్ 19న కన్యాకుమారి నుంచి తన పాదయాత్రను ప్రారంభించారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల మీదుగా ఇప్పటివరకు 1,500 కిలోమీటర్లకు పైగా కాలినడకన ప్రయాణించి తెలంగాణలోని పటాన్‌చేరు నియోజకవర్గానికి చేరుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలు, అభిప్రాయాలు, ఆకాంక్షలను తెలుసుకుంటూ యాత్రను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన నాయకత్వం అవసరమని అన్నారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగడం ప్రజాస్వామ్యానికి ఎంతో ముఖ్యమని అన్నారు. దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా, మహిళలకు సమాన అవకాశాలు, పేదలకు సామాజిక భద్రత, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలనే ఆలోచనలతో ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సోదరభావం, సామాజిక న్యాయం కోసం ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు వేల కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించడం సాధారణ విషయం కాదని, ప్రజల సమస్యలను తెలుసుకోవాలనే సంకల్పంతో ఇంత సుదీర్ఘ ప్రయాణాన్ని చేపట్టిన కాటూరి వెంకటేశ్వర్లును అభినందిస్తున్నామన్నారు. ఎండ, వర్షం, అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ పాదయాత్రను కొనసాగించడం గొప్ప విషయమని కొనియాడారు. దేశంలోని అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా ×మీఖజ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నర్సింహారెడ్డి, కౌన్సిలర్స్ గోపాల్ రెడ్డి, దస్తగిరి, మన్నే రాఘవేంద్ర, సంపత్ రెడ్డి, నారాయణదాసు, మణికంఠ, సందీప్ గౌడ్, మాజీ సర్పంచులు రాజి రెడ్డి, సుంకరి రవీందర్, జగన్, సీనియర్ నాయకులు ముత్తంగి అశోక్, మధు పంతులు, గడ్డ యాదయ్య, షాపురం నరసింహారెడ్డి, రుద్రారం లక్ష్మారెడ్డి , దండోరా నర్సింహ, గోపాలకృష్ణ, లక్డారం లక్ష్మ రెడ్డి, సంజీవ, సందీప్ యాదవ్, మైలారం శ్రీను, పాండు, శంకర్, ప్రకాష్ రాథోడ్, ప్రవీణ్, రంజిత్, రాజ్ గోపాల్, కాంగ్రెస్ నాయకులు శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు..

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డాక్టర్ సాజిద



**నెక్కొండ, నేటిధాత్రి:** నెక్కొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం పి ఓ (ఎం హెచ్ ఎన్ ) డాక్టర్ సాజిద తనిఖీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గర్భిణీ స్త్రీల యొక్క ఆరోగ్య పరీక్షలు, ఏఎంసీ సేవలు అత్యవసరమైన మందులు గర్భిణీ స్త్రీలు ప్రసవం మరియు రసవానంతరం సేవల గురించి మండల వైద్య అధికారి డాక్టర్ రహేలా తన్వీర్ ను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీల నమోదు, ఏఎంసి చెకప్ లు, ఐ రిస్కు గర్భిణీలు ఆరోగ్య కార్యకలాపాల గురించి వైద్య సిబ్బందికి ఆమె పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం రికార్డ్ లను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ అన్నా మేరీ, హెచ్ ఎస్ వరమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ అంశాలకు ప్రథమ ప్రాధాన్యత..

- త్వరలో నూతన సబ్ స్టేషన్లు, నందిగామ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం..
- క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల నిర్మాణ పనుల్లో వేగం పెంచండి..
- ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు రూపకల్పన..
- పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టండి..
- ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దు..
- ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయండి..
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి....
- నియోజకవర్గస్థాయి ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమీక్ష సమావేశం...



**పటాన్ చేరు, నేటిధాత్రి:** ప్రజలకు అత్యంత అవశ్యకమైన తాగునీరు సరఫరా, నిరంతర విద్యుత్ పంపిణీ, పారిశుధ్యం, తదితర అంశాల్లో అలసత్వం వహించవద్దని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని ఆయా శాఖల ఉన్నత అధికారులకు ఎమ్మెల్యే జీఎంఆర్ సూచించారు. బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అమీన్పూర్, పటాన్చెరు బల్దియా డిప్యూటీ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ వైద్యులు, విద్యుత్, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్, క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల శాఖల అధికారులతో వివిధ అంశాలపై ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు నాణ్యమైన కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో అమీన్పూర్, పటాన్చెరు సర్కిల్ పరిధిలో 345 కోట్ల రూపాయలతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కిష్టారెడ్డిపేట, అమీన్పూర్, తెల్లాపూర్ పరిధిలో నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రాథమిక విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు తరగతులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆధునిక వసతులు, అత్యాధునిక సౌకర్యాలతో వీటిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా లో ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా పవర్ ట్రాన్స్ఫార్మర్లు, నూతన సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. అక్టోబర్ మొదటి వారంలో పోచారం, ఐకరాం సబ్ స్టేషన్లుప్రారంభించబోతున్నట్లు ఆయన తెలిపారు. నూతన కాలనీలలో పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే సొంత నిధులతో స్తంభాలు కొనుగోలు చేసి ఇస్తానని అధికారులకు తెలిపారు. అమీన్పూర్, పటాన్చెరు సర్కిల్ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ.. వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఇప్పటికే పూర్తయి శంకుస్థాపన చేసిన పనులను పూర్తి చేయాలని, గుత్తేదారులు పనులు పూర్తి చేసేలా చూడాలని తెలిపారు. ఇన్నోవ్, ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల, జిన్నారం మున్సిపాలిటీల పరిధిలో 75 కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. 50 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగిలిన పనులు త్వరలో పూర్తి చేయనున్నట్లు కమిషనర్లు తెలిపారు. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడంతో పాటు.. అవసరమైతే బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. పన్ను సవరణ అంశంలో ప్రజలకు భారం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల అభిప్రాయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసినప్పుడే ప్రజల నమ్మకాన్ని పొందుతామని ప్రజాప్రతినిధులకు సూచించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని.. అభివృద్ధిలో కలిసి పనిచేయాలని కోరారు. పటాన్చెరు, గుమ్మడిదల మండలాల పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు సీఎస్ఆర్ నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. పటాన్చెరువు మండల పరిధిలోని నందిగామ గ్రామంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు ప్రతి నెలకు ఒకసారి అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలపై సమావేశాలు నిర్వహిస్తూ.. సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని.. నిధుల కొరత ఉంటే తనను నేరుగా సంప్రదించాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం సర్పంచ్ ఆరెళ్ల రమేష్



**మొగుళ్లపల్లి /వేములపల్లి, నేటిధాత్రి:** పోషకాహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని వేములపల్లి గ్రామ సర్పంచ్ ఆరెళ్ల రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని వేములపల్లి అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ గ్రేడ్-1 అరుణాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ పోషణ్ మాహ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 'మన అంగన్వాడీ మన బాధ్యత' అనే థీమ్ తో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. పిల్లలకు జంక్ ఫుడ్ పెట్టవద్దని, ఫోన్లు చూపిస్తూ భోజనం తినిపించవద్దని తల్లిదండ్రులకు సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి శంకర్, స్కూల్ హెచ్ఎం జ్యోతి, సబ్ సెంటర్ డాక్టర్ సంధ్య, అంగన్వాడీ టీచర్లు స్వరూప, సబిత, జ్యోతి, అనిత, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, ఆయాలు, ప్రీ స్కూల్ పిల్లలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- సూపర్వైజర్ శంకరమ్మ.



**ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి:** పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ శంకరమ్మ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం రోజున పోషణపక్షం మాసోత్సవాల భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ శంకరమ్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ద్వారా అవగాహన కల్పించారు. పోషకాహార లోపాన్ని నివారించేందుకు సమతుల ఆహారం తీసుకోవాలని, పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలపై తల్లిదండ్రులు పిల్లలకు రోజు బాలామృతం, గుడ్లు, అలాగే గర్భిణీ స్త్రీలు రోజు పాలు, గుడ్లు తినాలని అన్నారు, పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిస్తూ తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వై. సంజీవరాణి, సుందరగిరి గంగామణి, ఆశ వర్కర్లు వడ్డేపల్లి రజిత, బక్కూరి జ్యోతి, ఐకెపి సీఏలు కంట మేరీ, రాడే గౌతమి, అంగన్వాడి ఆయమ్మలో పారుపల్లి విమల, గుండు శ్యామల, పిల్లల తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు

# బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ పరిసరాల్లో భద్రతకు పెద్దపీట

- ఆలయ పరిసరాల్లో మందుబాబులపై నిఘా.. 25 సీసీ కెమెరాల ఏర్పాటు!
- సీఐ ప్రవీణ్ రెడ్డి ఈవో దేవనాదం, చైర్మన్ సుధాకర్ యాదవ్...



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు కీలక చర్యలకు శ్రీకారం చుట్టారు. ఆలయం చుట్టుపక్కల పార్కింగ్ ప్రాంతాలు, నాలుగు ప్రధాన ప్రవేశ మార్గాల్లో మొత్తం 25 కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సీఐ ప్రవీణ్ రెడ్డి, ఎస్ఐ విజయ్ కుమార్ ఆలయాన్ని సందర్శించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆలయ ఈవో దేవనాదం, చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ సిబ్బందితో కలిసి కెమెరాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల్లోని పార్కింగ్ స్థలాలను అడ్డాగా చేసుకుని మద్యం సేవించే మందుబాబులు, అసాంఘి క కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. సీసీ కెమెరాల నిఘా ద్వారా ఇలాంటి వారిని గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. భక్తులకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సీసీ కెమెరాలు దోహదపడతాయని పోలీసులు వెల్లడించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా భద్రతా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

# మాజీ ఎంపీపీ మృతదేహానికి నివాళులర్పించిన రగోతం రెడ్డి



**నెక్కొండ, నేటిధాత్రి:** మండల కేంద్రంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన నెక్కొండ మాజీ ఎంపీపీ బోళ్లపల్లి రాజేందర్ మృతి చెందగా విషయం తెలుసుకున్న రిటైర్డ్ కరెంట్ ఏఈ చల్ల రగోతం రెడ్డి రాజేందర్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజేందర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యా కమిటీ చైర్మన్ గరికపాటి కృష్ణారావు, తాళ్ల పెల్లి భాస్కర్, కృష్ణమూర్తి, మొహమ్మద్ మథర్, తదితరులు నివాళులు అర్పించారు.

# సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి

- హనుమకొండ జిల్లా జాక్ అధ్యక్షుడిగా సనత్‌కుమార్ పటేల్...



**పరకాల, నేటిధాత్రి:** సర్పంచుల సమస్యల పరిష్కారంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్2026) హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన శాతరాశి సనత్‌కుమార్ పటేల్ తెలిపారు. తెలంగాణ సర్పంచుల సంఘం జాక్2026 వ్యవస్థాపక అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షుడు, మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమకారుడు విరసనోళ్ల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా జాక్ అధ్యక్షుడిగా శాతరాశి సనత్‌కుమార్ పటేల్‌ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా సనత్‌కుమార్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తానన్నారు. సర్పంచుల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. సర్పంచుల న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం జాక్ ఆధ్వర్యంలో సమష్టిగా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి, సర్పంచులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీకాలంలో సర్పంచులందరి సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సనత్‌కుమార్ పటేల్ పేర్కొన్నారు.

# డాక్టర్ రఘు కుటుంబాన్ని పరామర్శించిన కవిత



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** డాక్టర్ రఘు గారి శీతల్లి పుష్పలత ఇటీవల మృతి చెందగా జగిత్యాల జిల్లా మెట్ పల్లిలోని వారి నివాసానికి వెళ్లి పుష్పలత చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళు లర్పించిన కవిత. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ ఛార్జీ పునుగోటి పవన్ రావు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రూప్ సింగ్, నవీన్ ఆచారి, ఇస్మాయిల్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా



- క్రీడలకు చేరువగా యువత ఉండాలి...
- బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్...

**పరకాల, నేటిధాత్రి:** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దామెర మండల బీజేపీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న మాదకద్రవ్యాల వ్యతిరేక 4 కిలోమీటర్ల పరుగు నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్‌కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటలకు డిస్నీలాండ్ ఉన్నత పాఠశాల నుంచి ఊరుగొండ వరకు పరుగు కొనసాగుతుందని పేర్కొన్నారు. యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచడంతో పాటు క్రీడలు, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించడమే కార్యక్రమ ఉద్దేశమన్నారు. కార్యక్రమ పోస్టర్‌ను దామెర ఎస్సై వీరభద్రరావు ఆవిష్కరించారు. యువత, క్రీడాభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజ్‌కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో గురిజాల శ్రీరామ్‌రెడ్డి, సూర చందర్, మెరుగు శ్రీనివాస్, కొత్తపెల్లి శివ, అన్నబోయిన రోహిత్, జక్కుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వెంటాడే కలాలు జన్మస్థలి కోదాడ



**కోదాడ, నేటిధాత్రి:** తెలుగు సాహిత్య చరిత్రలో ఒక అధ్యాయంగా నిలచిన వెంటాడే కలాలు వెనుకబడిన కులాలు సంకలనానికి కోదాడ జన్మస్థలి కావడం గర్వకారణంగా ఉందని పుస్తక సంపాదకుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ అన్నారు. ఓనమాలు దిద్దించి నడక నేర్పిన నడిగూడెం, సామాజిక స్పృహనందించిన కోదాడ మట్టిస్ఫూర్తితోనే వెంటాడే కలాలు సంకలనం తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 20న జరిగే బీసీ కవుల అలాయ్ బలాయ్ వెంటాడే కలాలు పుస్తక రజతోత్సవ సందర్భంగా కోదాడలో బుధవారం నాడు రాయపూడి చిన్ని, బంగారు నాగమణి, వేముల వెంకటేశ్వర్లు, బాణాల వసంత, సిరికొండ శ్రీనివాస్, పుప్పాల కృష్ణమూర్తి, సరికొండ నరసింహారాజు తదితరుల నేతృత్వంలో రజతోత్సవ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ... 2001లో పల్లెలు చిద్రమై, కులవృత్తులు ధ్వంసమై, బడుగుల బతుకులు అల్లకల్లోలమైపోతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో వెంటాడే కలాలు సంకలనం తీసుకురావడం జరిగిందన్నారు. ఇందులో 23 మంది బీసీ కవులు తమ ఆత్మకథనాత్మక వ్యధల్ని ఆవిష్కరించారని అన్నారు. చారిత్రాత్మకమైన రాష్ట్రస్థాయి దళిత సాహిత్య సదస్సుకి 1995లో కోదాడ పట్టణమే ఆతిథ్యమిచ్చి నిర్వహించిందని గుర్తు చేశారు. 1935 ల నుంచే నడిగూడెంకు గొప్ప సాహిత్య చరిత్ర ఉందన్నారు. రాజా నాయని వెంకట రంగారావు నడిగూడెం సంస్థానం నుంచే విజ్ఞాన చంద్రిక గ్రంథమండలి పేరున 60 పుస్తకాలు వెలువరించడం జరిగిందని సింహావలోకనం చేశారు. హైదరాబాదులో 20న జరిగే "వెంటాడే కలాలు రజతోత్సవ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి మూడు 300కు పైగా బీసీ కవులు హాజరవుతారని జూలూరు గౌరీశంకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా పుస్తక సంపాదకులు కవి జూలూరు గౌరీశంకర్ ను త్రివేణి, వాగ్దేవి, రేస్ కళాశాలల చైర్మన్ బాణాల వసంత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో... రామ నరసయ్య, హరి కిషన్, పొట్ట జగన్నాథం, షేక్ మీరా, డి.ఎన్. స్వామి, జి.ఎల్.ఎన్ రెడ్డి, జూలూరు వీరభద్రం, బాదేరాము, కొలిచలం శ్రీనివాస్, త్రివేణి డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

# మానవ తప్పిదంతోనే ఓజోన్ పొర క్షీణిస్తుంది



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మానవ తప్పిదంతోనే ఓజోన్ పొర క్షీణిస్తుందని వరల్డ్ ఓజోన్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రీన్ వారియర్ చంద్రశేఖర్ రిటైర్డ్ ఫోర్ మెన్ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ ఎయిర్ కండిషన్స్, ఫ్రిడ్జ్ వాడకం వల్ల కలిగే క్లోరోఫోరో కార్బన్లతో ఓజోన్ క్షీణిస్తుందని ప్రపంచ దేశాల సమిష్టి కృషితో ఓజోన్ పొర కోలుకున్నప్పటికీ మనం పర్యావరణ పరిరక్షణను నిర్లక్ష్యం చేయకూడదని కాలుష్యాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడుకోవడం ద్వారానే రాబోయే తరాలకు సురక్షితమైన భూమిని అందించగలం అని వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు కూడ జెవిఎస్ చంద్రశేఖర్ సమాధానం ఇచ్చారు విద్యార్థులకు ఓజోన్ పొర క్షీనత మీద అవగాహనా కోసం క్విజ్ పోటీ కూడ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు



**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం కోరటపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజారి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎంపిపి మాట్లాడుతూ వినాయకుని ఆశీర్వాదం మాపై మరియు గ్రామ ప్రజలపై ఉండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిచే విధంగా మహా విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని, మాగ్రామ రైతుల పాడి పంట అభివృద్ధి చెందాలని కోరుకుంటూ కొరటపల్లి గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుంది.


# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం

**కొడిమ్యాల, నేటిధాత్రి:** గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులు, ఇతర పన్నుల వసూళ్లను గ్రామ పంచాయతీ అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునే విధంగా వెసులుబాటు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 2018 పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు చేస్తూ ప్రత్యేక బిల్లు తీసుకురావడాన్ని స్వాగతిస్తూ కొడిమ్యాల సర్పంచ్‌ల ఫోరమ్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు కాదారి మల్లేశం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లు సొంతంగా ఖర్చులు భరించాల్సిన పరిస్థితులు ఏర్పడి, అనేక మంది సర్పంచ్‌లు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజల సమస్యలను, గ్రామాల అవసరాలను క్షేత్రస్థాయి నుంచి తెలుసుకున్న నాయకుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచ్‌ల ఇబ్బందులను అర్థం చేసుకుని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో సర్పంచ్‌లకు వెసులుబాటు కల్పించే విధంగా చట్ట సవరణ తీసుకురావడం అభినందనీయమన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చే పన్నుల ఆదాయాన్ని గ్రామ అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునే అవకాశం కల్పించడం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీలు, రహదారులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి మరింత వేగం చేకూరుతుందని అన్నారు. గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో పనిచేసే సర్పంచ్‌లకు ఆర్థికపరమైన వెసులుబాటు కల్పించడం గ్రామీణాభివృద్ధిలో మరో ముందడుగు అని పేర్కొన్నారు. జిల్లా సర్పంచ్‌ల ఫోరమ్ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే నిర్ణయాలు తీసుకోవడం వల్ల గ్రామాల అభివృద్ధికి మరింత అవకాశం ఏర్పడుతుందని అన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ నిర్ణయం సర్పంచ్‌లకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నేరాల్ల మహేష్, బండ శ్రీనివాస్ రెడ్డి, ఎం.డి. శబోద్దిన్, మేకల మాళవిక శ్రీకాంత్, ఉట్కూరి శ్రీలత రాజశేఖర్ రెడ్డి, వినోద్ నాయక్, తిరుపతి, అంజయ్య, పిట్ల అనూష శేఖర్, బొడ్డేలి నాగమణి, షేక్ షాజియా హుస్సేన్, సురకంటి లావణ్య, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా ప్రకటించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్...**



**కరీంనగర్, నేటిధాత్రి:** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి కామ్రేడ్ బోయిని తిరుపతి ఆధ్వర్యంలో పోలంపల్లి పులిబిడ్డ పోరు తల్లి ముద్దుబిడ్డ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు అనబెరి ప్రభాకర్ రావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చి ఆ పోరాటంలో కీలక పాత్ర పోషించినటువంటి అరభేరి లాంటి ముఖ్య నాయకుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో భూస్వామ్య నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాట ఫలితంగా లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీకి ఉందన్నారు. వేలాది మంది రైతులు, కార్మికులు ప్రజలు పోరాటంలో పాల్గొని త్యాగాలు చేశారని పేర్కొన్నారు. చరిత్ర వాస్తవాలను పక్కకు పెట్టి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. తెలంగాణ ప్రాంత ప్రజలను పీడిస్తూ వెట్టి చాకిరి బానిసత్వం కొనసాగిస్తూ మహిళలపై అత్యాచారాలు చేస్తూ ధమనకాండ నిర్వహించారు. దీనికి వ్యతిరేకంగా అనభేరి ప్రభాకర్ రావు లాంటి యోధులు వీరోచిత పోరాటం చేసి కరీంనగర్ జిల్లాలో సుమారు నలభై గ్రామాలను దత్తత తీసుకొని రజాకార్ల నుండి కాపాడుకొని కరీంనగర్ జిల్లా మొట్టమొదటి సిపిఐ కార్యదర్శిగా కొనసాగి సాయుధ పోరాట పిలుపును అందుకొని అజ్ఞాతంలోకి పోయి నిజాం నవాబు తెలంగాణ సంస్థానాన్ని విడిచి వెళ్లేంతవరకు ఆయన పోరాటాన్ని కొనసాగించారని తెలిపారు. మరోపక్క నిజాం కు తొత్తులుగా ఉన్నటువంటి దొరలు దేశ్ముకులు పల్లెల్లో ఉన్నటువంటి పేద ప్రజలను పట్టిపీడిస్తున్నారని కష్టపడి పండించిన పంటను వారి గోడౌన్లకు తరలించుకుంటున్నారని వీటన్నిటి పైన తిరుగుబాటు చేసి దొరలను భూస్వాములను గడగడలాడించి పేద ప్రజలను కాపాడుకోవడంలో కీలకపాత్ర పోషించినాడని ప్రభాకర్ రావు దత్తత తీసుకున్న గ్రామాలలో రజాకార్లు కాలు కూడా పెట్టలేదంటే అతను ఎంతటి వీరుడో నేటి తరానికి తెలియజేయవలసిన అవసరం ఈ ప్రభుత్వం పైన ఉందని అన్నారు. సాయిధ పోరాటాన్ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించి సెప్టెంబర్ 17న విలీన దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు న్యాలపట్ల రాజు, మండల కార్యదర్శి బోయిని తిరుపతి, సహాయ కార్యదర్శి సూరం మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టల శ్రీనివాస్, మొగిలిపాలెం గ్రామశాఖ కార్యదర్శి కాంతాల తిరుపతిరెడ్డి, పోలంపల్లి గ్రామశాఖ కార్యదర్శి ముత్త ఎల్ల స్వామి, పర్లపెల్లి గ్రామశాఖ కార్యదర్శి గూడెపు రమేష్, నాయకులు మర్రి కొమురయ్య, భద్రయ్య, సత్తయ్య, ఐలయ్య, మేకల శ్రీను, రాజయ్య, రైతు సంఘం నాయకులు రమేష్, ప్రజానాట్యమండలి కళాకారులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# మున్సిపాలిటీ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలి



**బి ఆర్ ఎస్ వార్డు కౌన్సిలర్లు ఆందోళన...**

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో తాగునీరు, డ్రైనేజీ, దోమల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. తాగునీటి సరఫరాను మెరుగుపరచడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఇబ్బందులు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. కౌన్సిలర్లు వినయ్ రెడ్డి, శరత్ యాదవ్, రాము, కృష్ణ, సుజాత హరి, శారదా సురేష్, రాజమణి, అరుణ కుమారి పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించేందుకు సిద్ధం కండి - ఎంఈఓ కుమారస్వామి



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించేందుకు క్రీడాకారులు సిద్ధం కావాలని మొగుళ్లపల్లి మండల విద్యాశాఖ అధికారి ఎల్. కుమారస్వామి పిలుపునిచ్చారు. మండలంలోని జడ్పీహెచ్ఎస్ మొగుళ్లపల్లిలో ఈ నెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్న SGF అండర్-14, అండర్-17 బాలబాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ సెలక్షన్స్ ఏర్పాట్లపై బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కుమారస్వామి మాట్లాడుతూ, మండలంలోని ప్రతి పాఠశాల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులను సెలక్షన్స్ కు పంపాలని ప్రధానోపాధ్యాయులు, పీడీలకు సూచించారు. అండర్-17 సెలక్షన్స్ 18న, అండర్-14 సెలక్షన్స్ 19న జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో గా+ఖీ మండల చైర్మన్ లింగాల కుమారస్వామి, కన్వీనర్ గుండెల్లి రాజయ్య, పీడీలు సందీప్, మహేష్, అజయ్, సుజాత, సంతోష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ పంచాయతీ సభ కరపత్రాన్ని ఆవిష్కరించిన కండె రవి


**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి కండె రవి....**

**సెప్టెంబర్ 27న ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎవరి కులం ఎంతో వారి వారికంత వాటా...**



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో సామాజిక న్యాయం రాజ్యాధికారం కై, సెప్టెంబర్ 27న ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎవరి కులం ఎంతో వారికంత వాటా బహిరంగ పంచాయతీ సభ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ ,ఎస్టీ మైనార్టీ, అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ,ప్రజాసంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, వివిధ రకాల యూనియన్ సంఘ నాయకులు, ప్రజలందరూ పాల్గొని హంటర్ రోడ్ డి కన్వెన్షన్ హాల్ హన్మకొండలో జరిగే ఈ సభను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు కోకిల జితేందర్ మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్ గాంధీనగర్ గ్రామ అధ్యక్షులు ఇంజపెల్లి విక్రమ్ ఇంజపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు



**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి...**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఈ నెల 27న నిర్వహించనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యాటక ప్రాధాన్యత, జిల్లా చారిత్రక, సాంస్కృతిక విశిష్టతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచనలతో అదనపు కలెక్టర్ జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. నోడల్ అధికారి ఆధ్వర్యంలో జిల్లా పర్యాటక అధికారి, డిపిఆర్వో, డీఈఓ, ఇంటర్మీడియట్, డిపిఓ, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు, జిల్లా సైన్స్ అధికారి సభ్యులుగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటికే ఈ నెల 15న మండల స్థాయి పోటీలు నిర్వహించగా, 22న జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వం, నాటిక, చిత్రలేఖనం తదితర అంశాల్లో పోటీలు ఉంటాయని చెప్పారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపిస్తామని తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించే పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆమె కోరారు. కార్యక్రమాలను నోడల్ అధికారి పర్యవేక్షణలో సంబంధిత కమిటీ సభ్యులు సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి రఘు, డిపిఆర్వో శ్రీనివాస్, డీఈఓ లలిత, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, డిపిఓ శ్రీలత, జిల్లా సైన్స్ అధికారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హిందీ భాషకు విశ్వవ్యాప్త గుర్తింపు ప్రధానోపాధ్యాయుడు లింగాల కుమారస్వామి



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** ప్రపంచవ్యాప్తంగా 200కు పైగా విశ్వవిద్యాలయాల్లో హిందీ భాషను బోధిస్తున్నారని, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో హిందీ కీలక పాత్ర పోషించిందని జడ్పీహెచ్ఎస్ మొట్లపల్లి ప్రధానోపాధ్యాయుడు లింగాల కుమారస్వామి అన్నారు. మండలంలోని జడ్పీహెచ్ఎస్ మొట్లపల్లిలో మంగళవారం హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా సెప్టెంబర్ 14న సెలవు రావడంతో ఆ కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయ నోముల రవీందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసిన ఆకర్షణీయమైన బోధనా కృత్యాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. విద్యార్థులు హిందీలో ఉపన్యాసాలు, పద్యాలు, పాటలు, నృత్యాలతో అలరించారు. అనంతరం జరిగిన సభలో ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి మాట్లాడుతూ, 1949 సెప్టెంబర్ 14న భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 343(1) ప్రకారం హిందీని కేంద్ర ప్రభుత్వ రాజభాషగా గుర్తించారని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి హిందీ భాషను నేర్చుకోవాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మెరిపురి స్వరూప చేతుల మీదుగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహాస్వామి, సంపత్ కుమార్, వీరయ్య, ఉమారాణి, కె. రవీందర్, గోరీరాణి, శకుంతల, శోభారాణి, కవిత, సందీప్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, సీఆర్పీలు వసంత, అనిల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరంపల్లి లో ఘనంగా పోషణ మాసోత్సవాలు

**చిన్నారులకు అక్షరాభ్యాసం....**



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామంలో బేటీ బచావో--బేటీ పడావో, పోషణ మాసోత్సవం, తల్లిపాల ప్రాముఖ్యత, మహిళా సాధికారత, బాల్య వివాహాల నివారణపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ ముఖ్యఅతిథిగా హాజరుకాగా సూపర్‌వైజర్ అరుణ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం డి హెచ్ ఈ డబ్ల్యూ ప్రతినిధులు బాలికలు, మహిళలు, చిన్నారులకు ఆరోగ్యం, పోషణ, విద్య, భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హైమావతి చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ హైమావతి సూపర్‌వైజర్ అరుణ లు మాట్లాడుతూ మహిళలు, బాలికలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం చిన్ననాటి నుంచే పౌష్టికాహారం అందించడం ఎంతో అవసరమన్నారు. పోషకాహార లోపం, రక్తహీనత నివారణకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ అనూష, క్రిష్ణ సురేష్, మమత, అంగన్వాడీ టీచర్లు అనూష, కరుణ, కోమల, భూక్య విజయ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ మాస వారోత్సవాలు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** చిన్నకోడాపాక అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాస వారోత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ గ్రామ ఉపసర్పంచ్ గట్టు ప్రదీప్ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు పౌష్టికాహారం పై అవగాహన కలిగి ఉండాలి మంచి ఆహారం తీసుకుంటే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని వారు సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బి అనసూర్య బి కల్పన రాజేశ్వరి కే స్వప్న హాయ రాజమ్మ గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయంపై జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్.



**కొడిమ్యాల, నేటిధాత్రి:** కొడిమ్యాల మండలంలో శ్రీరాములపల్లి గ్రామంలో (నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్) లో ప్రకృతి వ్యవసాయం పై రైతులకి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ హాజరై ప్రకృతి వ్యవసాయం పై రైతులకు



అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రసాయనాలు వాడకుండా, ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లడం వల్ల భూసారం పెరగడమే కాకుండా నాణ్యమైన ఆహార ఉత్పత్తి, అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. మండల వ్యవసాయ అధికారి వి. జ్యోతి మాట్లాడుతూ ద్రవ, ఘనజీవామృతం తయారు చేయు విధానం, వాటి వల్ల కలిగే లాభాల గురించి రైతులకి వివరించడం జరిగింది. అలాగే సర్టిఫికేషన్ ఆఫీసర్ జె. శ్రీకాంత్ మాట్లాడుతూ నాచురల్ గా పండించిన పంటలకు ఎలా సర్టిఫికేషన్ పొందాలి, మార్కెట్ లో నాణ్యమైనవి గా ఎలా అమ్ముకొవాలి జరుపాలో అట్టి ప్రాసెస్ గురించి వివరించడం జరిగింది. అనంతరం గోగూరి గోపాల్ రెడ్డి అనే రైతు స్వయంగా తన పొలం లో జీవామృతం తయారీ విధానాన్ని తోటి రైతులకి చూపించి వివరించడం జరిగింది. అనంతరం న్యాచురల్ గా సాగు చేస్తున్న వరి, డ్రాగన్ ఫ్రూట్, కంది పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోరండ్ల స్వప్న, ఉప సర్పంచ్ నర్సయ్య, ఏఈఓ రాజేష్, రైతులు పాల్గొనడం జరిగింది.

# బీసీల రాజ్యాధికార పాదయాత్రకు తరలిరావాలి రవి పటేల్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న బీసీల రాజ్యాధికార పాదయాత్రను హైదరాబాద్‌లోని గోల్కొండ నుంచి తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రారంభించనున్నారు కావున జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా రవి పటేల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, బీసీలకు రాజ్యాధికారం, సామాజిక సమానత్వం సాధించాలనే లక్ష్యంతో 14,500 కిలోమీటర్ల పాదయాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. పాదయాత్రను దశలవారీగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో గోల్కొండకు తరలివచ్చి పాదయాత్ర ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనాలని రవి పటేల్ పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు ప్రణయ్ రాజ్, వెంకటేష్, సంతోష్, శ్రీను, రాంబాబు, సతీష్, ముక్తేశ్వర్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి



**మార్కెట్ స్థలంలో పనులను వేగవంతం చేసిన...**

**మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి....**

**పాటన్‌చేరు, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో గురువారం, ఆదివారం నిర్వహించే కూరగాయల మార్కెట్ తరలింపు/ఏర్పాటు అంశంపై ఇచ్చిన మాటకు కట్టుబడి పనులు వేగవంతమయ్యాయి. నిన్న మార్కెట్ వ్యాపారులతో జరిగిన సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి 24 గంటలు గడవకముందే రంగంలోకి దిగారు. సాయిరాం ఎంక్లేవ్ ఫేస్-2 సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని ఆయన స్వయంగా పరిశీలించి, జేసీబీ యంత్రాలను రప్పించి అక్కడున్న చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను యుద్ధప్రాతిపదికన శుభ్రం చేయించారు. స్థలాన్ని మార్కెట్‌కు అనువుగా చదును చేసే పనులను అక్కడే ఉండి స్వయంగా పర్యవేక్షించారు. వ్యాపారులకు స్టాళ్లు, స్థానికులకు రాకపోకలు, వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ వ్యాపారులసాధకబాధకాలను విన్న తర్వాత తక్షణమే సమస్యను పరిష్కరిస్తామని మాట ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం మరుసటి రోజే సాయిరాం నగర్ ఎంక్లేవ్ ఫేస్-2 వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో జేసీబీలతో క్లీనింగ్ పనులు ప్రారంభించాం. గురువారం, ఆదివారాల సంత వ్యాపారుల జీవనోపాధి దెబ్బతినకుండా, ప్రజలకు ట్రాఫిక్ లేదా ఇతర సమస్యలు తలెత్తకుండా అన్ని వసతులతో మార్కెట్ కోసం స్థలాన్ని సిద్ధం చేస్తున్నాం. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటాం."ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ,ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, మార్కెట్ వ్యాపార సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పవనసుత భక్తమండలి ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు గణపురం మండల కేంద్రంలోని గుడివాడ పవనసుతభక్త మండలి ఆధ్వర్యంలో బుధవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పవనసుత భక్తమండలి సభ్యులు బృందం పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడుగా ఎన్నికైన పురుషోత్తం అనూప్ బుధవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు



**వీణవంక, నేటిధాత్రి:** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూ భారతి చట్టం పై రైతులు, ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని హుజురాబాద్ ఆర్డీవో జాల కుమారి సూచించారు. బుధవారం వీణవంక మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో తాసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... భూ భారతి చట్టం ద్వారా భూ హక్కుల రికార్డులో పారదర్శకతకు ప్రాతన్యం లభిస్తుందని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, వారసత్వ హక్కులు, భూ రికార్డుల సవరణ, భూ వివాదాల పరిష్కారం తదితర అంశాల పై రైతులకు వివరించారు. భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి, అవసరమైన పత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. భూములకు సంబంధించిన పత్రాలను భద్రంగా ఉంచాలని వారు సూచించారు. భూ భారతి చట్టంలోని నిబంధనలను సద్వినియోగం చేసుకొని తమ భూముల వివరాలను పరిశీలించుకోవాలని, రికార్డులల్లో ఏమైనా తప్పులుంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల కుమార్, రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి, ఉప సర్పంచ్ రవీందర్, తాసిల్దార్ ముదసాని రమేష్, ఎంపీడీవో ప్రభాకర్, డి ఐ రత్నం, జిపిఓ రాము, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద మహా అన్నదానం



**▸▸1,500 మంది భక్తులకు అన్నప్రసాదం...**

**పరకాల, నేటిధాత్రి:** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివాజీ యువసేన గౌరవాధ్యక్షుడు ఆర్.పి.జయంత్‌లాల్ ఆధ్వర్యంలో కరెంట్ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు నాగబండి విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత 20 ఏళ్లుగా శివాజీ యువసేన ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని, మట్టి వినాయకుడి ఏర్పాటు, పర్యావరణహిత ప్లేట్ల వినియోగం, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని విద్యాసాగర్ అన్నారు. యువత మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు సూర రిషిత రవి, శివాజీ యువసేన నాయకులు కిరణ్, విజయ్, రవి, తిరుపతి, రాజేష్, అఫ్రోజ్, నాగరాజు, కాసిం, వంశీ, రాజు, ఆనంద్, అర్జున్, జిల్లెల్ల రాజకుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 1,500 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి




**▸▸జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**

**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న సివిల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, పనులలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాభ్యాసం, పాఠశాలలోని సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల రికార్డులను పరిశీలించడంతో పాటు ఆపార్ నమోదును, బేస్‌లైన్ పరీక్షల నివేదికలను పరిశీలించి, విద్యార్థుల విద్యా పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం వేమనపల్లి మండలం కల్మల్‌పేటలోని యు.పి.ఎస్.ను సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నోటీసులు అందుకున్న స్థానికులతో మాట్లాడి, నోటీసులకు సంబంధించిన వివరాలు, వారి అభ్యంతరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రక్రియపై అవసరమైన సమాచారం అందిస్తూ, అందిన అభ్యంతరాలు, సంబంధిత రికార్డులను నిబంధనల ప్రకారం పరిశీలించాలని అధికారులకు సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో స్థానిక సంస్థల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ సమాఖ్య సంఘం భవనాల పనులను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని తెలిపారు. నీటి సంరక్షణ పనులను సమర్థవంతంగా చేపట్టి వర్షపు నీటిని నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వికసిత్ భారత్ గ్రామీణ పథకం కింద గ్రామాలలో చేపడుతున్న మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్యం, తడి--పొడి చెత్త సేకరణ, ఘన వ్యర్థాల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. 16వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో వినియోగించాలని, గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరులను పెంచుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలంలోని వీధి దీపాల నిర్వహణను సక్రమంగా చేపట్టాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించే చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజారం గ్రామంలో దశావతార విగ్రహాలను సందర్శించి స్థానికులతో మాట్లాడి విగ్రహాలకు సంబంధించిన చారిత్రక నేపథ్యం, ప్రాధాన్యత గురించి తెలుసుకున్నారు. మండలంలోని పశుసంవర్ధక, పశు జనన నియంత్రణ కేంద్రం లను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి, ఎస్ఐ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామారావుపేట,టేకుమట్లలో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీలు

**▸▸పింఛన్ దరఖాస్తుల పరిశీలన.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల తనిఖీ...**



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండలంలోని రామారావుపేట,టేకుమట్ల గ్రామ పంచాయతీలను ఎంపీడీవో శ్రీపతి బాపురావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పింఛన్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి,అర్హుల గుర్తింపునకు సంబంధించి వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. నిర్మాణాల పురోగతి,పనుల పరిస్థితిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఆకస్మిక పర్యటనలో ఎంపీడీవోతో పాటు ఏవో సైదా, హౌసింగ్ ఏఈ కాంక్ష,సర్పంచ్ పులి రాజశేఖర్,పంచాయతీ కార్యదర్శులు డి. రజిత,టి. శ్రీనివాస్,వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ఆనందం నింపిన యూనిఫాం పంపిణీ



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** ములకలపల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఉచిత యూనిఫాంలు, టై ల పంపిణీ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నాంపల్లి శ్రీవాణి రమేష్, ఉప సర్పంచ్ హాజరై విద్యార్థులకు స్వయంగా యూనిఫాంలను పంపిణీ చేశారు. కొత్త యూనిఫాంలు అందుకోవడంతో విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీవాణి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తోందని, విద్యార్థులు చదువులో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విమలక్క 50 ఏళ్ల ప్రజా కళా జాతరను విజయవంతం చేయండి

**▸▸ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక రాష్ట్ర కన్వీనర్ వంగల సంతోష్...**



**సిద్దిపేట, నేటిధాత్రి:** అరుణోదయ విమలక్క 50 ఏళ్ల ప్రజా పాటల ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఈ నెల 26, 27, 28 తేదీల్లో నిర్వహించనున్న మూడు రోజుల ప్రజా కళా జాతరను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక రాష్ట్ర కన్వీనర్ వంగల సంతోష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా కళా జాతర పోస్టర్‌ను సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వంగల సంతోష్ మాట్లాడుతూ, యాభై ఏళ్లుగా ప్రజా పాటగా, ప్రజల పక్షాన నిలబడుతూ అరుణోదయ విమలక్క కొనసాగిస్తున్న కళా ప్రస్థానాన్ని ప్రజా కళా జాతరగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపంచ చరిత్రలో ఐదు దశాబ్దాల పాటు ప్రజా కళాకారిణిగా, ప్రజల గొంతుకగా కొనసాగడం అరుదైన విషయమని అన్నారు. ప్రపంచం వివిధ సంక్షోభాలను ఎదుర్కొంటున్న సమయంలో ప్రజలను సాంస్కృతికంగా విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇలాంటి సందర్భంలో ప్రజా కళా జాతర నిర్వహించడం సాంస్కృతిక ఉద్యమానికి కొత్త ఊపిరినిచ్చే కార్యక్రమంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అనేక ప్రజా కళారూపాలు ఉన్నాయని, వాటిలో కొన్ని కాలక్రమేణా అంతరించిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలోని అరుదైన కళారూపాలు, ముఖ్యంగా కిన్నెర మెట్ల వాయిద్యం వంటి సంప్రదాయ కళారూపాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. నక్సల్బరి, శ్రీకాకుళం, సిరిసిల్ల, జగిత్యాల, గోదావరి లోయ తదితర ప్రాంతాల్లో జరిగిన ప్రతిఘటన ఉద్యమాలు అనేక మందిని ప్రజా ఉద్యమకారులుగా, ప్రజా కళాకారులుగా తీర్చిదిద్దాయని సంతోష్ అన్నారు. అదే సాంస్కృతిక ఉద్యమాల ప్రభావంతో విమలక్క ప్రజా కళాకారిణిగా ఎదిగారని పేర్కొన్నారు. దేశంలోని పీడిత ప్రజల గొంతుకగా ఆమె పాట పల్లవించిందని, వివిధ రాష్ట్రాల్లో ప్రజా కళారూపాలను ప్రదర్శిస్తూ తన కళా ప్రస్థానాన్ని కొనసాగించారని అన్నారు. ఒక మహిళగా ఇన్నేళ్ల పాటు ప్రజా జీవితంలో ప్రజా కళాకారిణిగా కొనసాగడం ప్రజల మద్దతుతోనే సాధ్యమైందని తెలిపారు. విమలక్క తన ప్రస్థానంలో అనేక ఆటుపోట్లు, నిర్బంధాలు, కేసులు, జైలు జీవితాన్ని ఎదుర్కొన్నారని సంతోష్ పేర్కొన్నారు. ప్రజా పాట ప్రజలకే చెందుతుందనే భావనతో, తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారని అన్నారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో మూడు రోజుల పాటు, 50 గంటలపాటు నిర్విరామంగా జరిగే ప్రజా కళా జాతరలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కీసర ఎల్లన్న, రమక్క, డప్పు శివరాజం, ప్రభాకర్, మల్లేశం, వేణు, నవీన్,ాణూఖ నాయకులు రాజేష్, మణికంఠ, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పై నిర్బంధాన్ని నిరసిస్తూ సామూహిక నిరసన దీక్ష



**ములుగుటౌన్, నేటిధాత్రి:** ఈ రోజు జ×ుఖ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో అంబేద్కర్ విగ్రహం ముందు సామూహిక నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి గారు ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ కు వెళ్లి అదనపు కలెక్టర్ మహేందర్ జి గారికి, జిల్లా ఎస్ పి కార్యాలయం లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చి అమలు చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచింది. స్కీం వర్కర్లైన ఆశా, అంగన్వాడి తదితరులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు గడిచినప్పటికీ, కార్మిక వర్గానికి ఇచ్చిన హామీల అమలు పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నది. దీనితో కార్మిక వర్గం తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన – పోరాటాలు చేస్తుంటే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు వివిధ జిల్లాల్లో తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో కనీసం ధర్నా చేసుకునేందుకు కూడా అనుమతిని నిరాకరిస్తున్నారు. ఇది కార్మికుల హక్కులను అప్రజాస్వామికంగా నిరాకరించటమేనని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. 2026 సెప్టెంబర్ 8,9తేదీల్లో జరిగిన అంగన్వాడీ,ఆశా రెండు సంఘాల "ఛలో హైదరాబాద్" పిలుపులను భగ్నం చేయడానికి కాంగ్రెస్ సర్కార్ పడరాని పాట్లు పడింది. వివిధ జిల్లాల్లో నాయకులను ఇండ్ల వద్దే ముందు రోజు రాత్రే అరెస్టులు చేశారు. వందలాది మంది పోలీసులు తమ బలగాలతో వచ్చి అక్రమ ముందస్తు అరెస్టుకు పాల్పడుతున్నారు. ఆశా వర్కర్స్, అంగన్వాడి లకు రూ. 18,000/–ల ఫిక్స్ వేతనం, పిఎఫ్ సౌకర్యం అమలు,గ్రామ పంచాయితీ, మున్సిపల్,=ఆ విద్యుత్, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్, బిల్డింగ్, హమాలీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు డిమాండ్ చేస్తున్నాము. వీటి ఎజెండా కోసం ఆందోళన–పోరాటాలు చేస్తున్నారు. బాధ్యత కల్గిన రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సమస్యలను పరిష్కరించాలి. పరిష్కరించకుండా ఆందోళనా–పోరాటాలు నిర్వహిస్తున్న కార్మికులను అణచివేస్తూ తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతి, గుండె బోయిన రవిగౌడ్, కురేందుల సమ్మక్క, శ్రావ్య, రమాదేవి, శ్రీనాథ్, మహేష్, పద్మ, భాగ్య, సరిత, లక్ష్మీనరసమ్మ , నాగమణి, సంధ్య, పూర్ణ, సుధా, వెంకటరమణ , సదాలు, రజిత, కవిత, సమ్మక్క ఆశా అంగన్వాడి, గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ట్రాన్స్పోర్ట్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పనులను నిర్దేశించిన లక్ష్యాల మేర పూర్తిచేయాలి

**రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి**

**ఏలూరు, నేటిధాత్రి:** ఏలూరు జిల్లాలో సెప్టెంబర్ నెలలో 13 వేల 154 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ లక్ష్యానికి గాను, 13 వేల 124 పుస్తకాలు పంపిణీ చేశామని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి కి చెప్పారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారం, రీ సర్వే, రెవిన్యూ సమస్యలు, పిజిఆరఎస్ అర్జీల పరిష్కారం, తదితర అంశాలపై రాష్ట్ర సచివాలయం నుండి బుధవారం రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిసిఎలఏ జయలక్ష్మి మాట్లాడుతూ అక్టోబర్ నెలకు గాను పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని, 22ఏ భూ సమస్యలపై అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా నిబంధనల ననుసరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వే పనులను నిర్దేశించిన లక్ష్యాల మేర పూర్తిచేయాలన్నారు. పిజిఆరఎస్ ద్వారా అందిన దరఖాస్తులపై ధరఖాస్తుదారుని కలిసి సమస్య తెలుసుకుని నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అభిషేక్ గౌడ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో జిల్లాలోని 32 గ్రామాలలో 13 వేల 154 పట్టాదార్ పాస్ పుస్తకాలకుగాను, 13 వేల 124 పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. ఏలూరు జిల్లాలో జూన్ 15వ తేదీ నుండి సెప్టెంబర్ , 15 వ తేదీ వరకు 22ఏ భూ సమస్యలపై 446 దరఖాస్తులు అందగా వాటిలో 210 దరఖాస్తులు పరిష్కరించామని, నిబంధనల మేరకు లేని 193 దరఖాస్తులను కారణాలు తెలియజేస్తూ తిరస్కరించామన్నారు. పెండింగ్ లో ఉన్న 63 దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పిజిఆరఎస్ ద్వారా అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో ధరఖాస్తుదారుని కలిసి సమస్య తెలుసుకుని నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మిప్రసన్న, రమణ, ప్రభృతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పదవుల్లో సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వాలి

**▸▸చర్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిమాండ్....**



**చర్ల, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అవుతూ గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి నాంది పలుకుతున్నాయని చర్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నారుబుధవారం చర్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో సీనియర్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో సైతం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీ మనుగడ కోసం పనిచేసిన సీనియర్ నాయకులు కార్యకర్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకూడదని అన్నారుకాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ మరియు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి పటేల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకులు కార్యకర్తల కృషి ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు వారి త్యాగాలు సేవలు కష్టాన్ని గుర్తించి పార్టీ వారికి తగిన నామినేటెడ్ పదవులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ పదవులు నామినేటెడ్ పదవులు లేదా ఇతర బాధ్యతలు వచ్చినప్పుడు ముందుగా పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేసిన సీనియర్ నాయకులకు అవకాశం కల్పించిన అనంతరం మాత్రమే నూతనంగా పార్టీలోకి వచ్చిన వారికి అవకాశాలు కల్పించాలని అధిష్టానాన్ని కోరారు భద్రాచలం నియోజకవర్గంలో పార్టీ పదవులు నామినేటెడ్ పదవుల విషయంలో పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని సీనియర్ నాయకులు మనోభావాలు దెబ్బతినడం పార్టీ భవిష్యత్తుకు మంచిది కాదని ఇర్ప శ్రీనివాసరావు అన్నారు గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు వాళ్ల కష్టంతోనే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు కష్టకాలంలో పార్టీ కోసం నిలబడిన కార్యకర్తలు నాయకులు నేడు తలదించుకునే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని పార్టీ అధిష్టానం వెంటనే ఈ అంశంపై దృష్టి సారించి సీనియర్ నాయకుల మనోభావాలను పరిగణన లోకి తీసుకోవాలి అన్నారు దురదృష్టవశాత్తు కొంతమంది నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ భవిష్యత్తుకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఇటువంటి పరిణామాలు పార్టీని నమ్ముకుని పనిచేసిన సీనియర్ నాయకులు కార్యకర్తలకు తీవ్ర మనోవేదన కలిగిస్తున్నాయని సమావేశానికి హాజరైన పలువురు నాయకులు కార్యకర్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న ప్రతి సీనియర్ నాయకుడు కార్యకర్తకు సముచిత పదవి గుర్తింపు లభించేలా అధిష్టానం చర్యలు తీసుకోవాలని కోరారు పార్టీని అధికారంలోకి తెచ్చింది మేము ఇప్పుడు మమ్మల్ని పట్టించుకునేదెవరు చర్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిని ఈ రోజు నా మనోవేదనను నాలాంటి ఎంతో మంది చర్ల మండల సీనియర్ కార్యకర్తల ఆవేదనను మీ ముందు ఉంచుతున్నాను అని అన్నారు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో చర్ల మండలంలో కాంగ్రెస్ జెండా ఎగరేయడానికి మేము పడిన కష్టం మాకే తెలుసు బీఆర్ఎస్ బెదిరింపులకు భయపడకుండా పగలు రాత్రి తేడా లేకుండా సొంత డబ్బులు పెట్టుకుని నా భార్యతో సహా ఇంటింటికీ తిరిగి ఓట్లు అడిగాను పార్టీకి అధికారం లేని కష్టకాలంలో కూడా పార్టీ కి అండగా కొనసాగుతూ పార్టీని కాపాడుకున్నాము కానీ బాధాకరమైన విషయం ఏమిటంటే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీనియర్ పదవి నుంచి కూడా తీసివేయడం జరిగింది కొన్ని సంవత్సరాలుగా అధికారం లేకపోయినా నమ్మకంగా పనిచేసిన నాకు ఇదేనా దక్కిన గౌరవం అన్నారు నేను పార్టీ కోసం ఇంత చేసినా సీనియర్ నాయకులు లకు కనీసం ఇందిరమ్మ ఇల్లు గానీ ఏ ఒక్క సంక్షేమ పథకం గానీ నా కుటుంబానికి అందలేదు నేను ఒక్కడినే కాదు చర్ల మండలంలో నాలాంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంతో మంది ఉన్నారు పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేసిన వారికి కనీస గుర్తింపు కూడా లేకుండా పోయింది చర్ల మండలంలో మా పరిస్థితి ఇది ఎన్నికల్లో గెలిచిన తర్వాత పదవులు ఎవరికి వస్తున్నాయి కార్యక్రమాల్లో ఫోటోలకు ఫోజులిచ్చే వారికి హైదరాబాద్ కొత్తగూడెం చుట్టూ తిరిగే వారికి తప్ప చర్ల మండలంలో గ్రామగ్రామాన పార్టీని బతికించిన మాకు కనీస గుర్తింపు కూడా లేదు జెండా మోసింది మేము ఫలితం అనుభవిస్తున్నది ఎవరు అని అన్నారు ఇది నా ఒక్కడి ప్రశ్న కాదు చర్ల మండలంలోని ప్రతి సీనియర్ నాయకుడి ప్రశ్న కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా మోసింది మేము అధికారం వచ్చాక మమ్మల్ని పక్కన పెట్టడం ఎంతవరకు న్యాయం భద్రాచలం నియోజకవర్గ డీసీసీ నాయకత్వం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చర్ల మండలంలో నిజంగా పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులు కార్యకర్తలను గుర్తించాలి నామినేటెడ్ పదవులు నియమించడంతో పాటు అర్హులైన మా కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు సంక్షేమ పథకాల్లో తగిన న్యాయం చేయాలి కార్యకర్త బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది చర్ల మండల కార్యకర్త బాగుంటేనే భద్రాచలంలో మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగురుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు పిఏసిఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ చర్ల మండలం మాజీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జితేందర్ నాయుడు డివిజన్ అధ్యక్షులు బొర్రా పెద్దిరెడ్డి ఆత్మ కమిటీ డైరెక్టర్ పటేల్ వెంకటేశ్వర్లు అలవాల బాలు మండల సేవాదళ్ అధ్యక్షులు చల్లకోటి వాసు పిఏసిఎస్ డైరెక్టర్ సుందరి పెద్దిరాజు దండుకుర్తి ప్రభాకర్ నేదూరి సత్యనారాయణ కోటేరు ప్రసాద్ రెడ్డి బీర రాజు ముత్యాల ప్రసాద్ కర్నాటి ప్రసాద్ ముత్యాలరావు గూడపాటి రామకృష్ణ గుడపాటి సతీష్ కోట రత్నాజీ జక్కుల శ్రీను చింతలపూడి లక్ష్మణ్ తడికల నరేష్ చల్లా పవన్ బి బాబు పూజారి రమణయ్య మునగాల సాగర్ శ్యామల తరుణ్ కనితి శ్రీనివాసరావు పరిటాల లోకేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలకు పోటీలకు సిద్ధం కావాలి

**▸▸సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపు**

**ఏలూరు, నేటిధాత్రి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ శ్రేణులు వివిధ స్థాయిల్లో పోటీలకు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశం రామవరం మాజీ సర్పంచ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెట్టా ప్రసాద్ అధ్యక్షతన స్ఫూర్తి భవనంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అక్కినేని వనజ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు ఇస్తామని చెప్పి నేటికీ అమలుకు నోచుకోలేదని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకి ఏడాదికి నాలుగు లక్షల చొప్పున ఐదు సంవత్సరాల కాలంలో 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పిన విధంగా గడిచిన రెండు సంవత్సరాల కాలంలో 8 లక్షల మందికి ఉపాధి కల్పించవలసి ఉన్నప్పటికీ నిరుద్యోగ యువతకి ఎవరికీ ఉపాధి కల్పించలేదని వనజ తెలియజేశారు. ఉపాధి కల్పించలేని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వ హామీ ఏమైందని వనజ ప్రభుత్వాన్ని విమర్శించారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు చొప్పున సహాయం అందిస్తామని చెప్పిన మాటలు నీటిమటలైనవని ఆమె పేర్కొన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీలకు సంబంధించిన 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పెన్షన్ ఇస్తానని చెప్పిన హామీలో ఒక్క ఎస్టీలకు మాత్రమే అమలు చేస్తూ మిగిలిన వారిని ప్రభుత్వం మోసం చేసిందని ఆమె అన్నారు. ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని సిపిఐ కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగటం వలన పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందినట్లు ప్రజలకు తెలియజేయాలని సిపిఐ కార్యకర్తలకు ఆమె సూచించారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య గత సమావేశం నుండి నేటి సమావేశం వరకు జిల్లాలో పార్టీ నిర్వహించిన మరియు ప్రజా సంఘాలు నిర్వహించిన ముఖ్య కార్యక్రమాల రిపోర్టును ప్రవేశపెట్టారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కారం ధారయ్య, ఉప్పులూరి హేమ శంకర్, నిమ్మగడ్డ నరసింహ, బాడిస రాము, కొన్నే లక్ష్మయ్య, రెడ్డి శ్రీనివాస్ డాంగే, తొర్లపాటి బాబు, వర్క శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య పంటలతో రైతులకు శాశ్వత ఆర్థిక భరోసా

**ఘనంగా 'మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన'**

**ఏలూరు, నేటిధాత్రి:** ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామంలో జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖలు అధ్వర్యంలో ఘనంగా 'మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన' కార్యక్రమం జరిగింది. రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొని మొక్కలను నాటారు. అనంతరం రైతుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఫోటో ఎగ్జిబిషన్, సబ్సిడీపై అందిస్తున్న ఆధునిక యంత్రాలు స్టాల్స్ ను పరిశీలించారు. ఆయిల్ ఫామ్ లో మంచి ఫలితాలు సాధించిన ఉత్తమ రైతులకు జ్ఞాపికలు, శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు దీర్ఘకాలికంగా స్థిరమైన, అధిక నిఖర ఆదాయాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం మరియు దిగుబడిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని, మంచి శుభ పరిణామం అన్నారు. జిల్లాలో 52 వేలు మంది రైతులు 1 లక్షా 60 వేలు ఎకరాలు, నూజివీడు నియోజకవర్గంలో 8 వేలు మంది రైతులు 22,965 ఎకరాలు ఆయిల్ పామ్ సాగుచేస్తున్నారని, మరింత పెంచవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 1 ఒక హెక్టారుకు నాలుగు ఏళ్లలో రూ 71 వేలు కూటమి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నామని, జిల్లాలో 7 లక్షలు ఆయిల్ పామ్ మొక్కలు సిద్ధంగా ఉన్నాయని, రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ ప్రోత్సాహానికి, ఉద్యాన శాఖ, ఆయిల్ పామ్ కంపెనీలు ఏపి ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవిట్, నవభారత్, పతాంజలి కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు. జిల్లాలో గడిచిన రెండు సంవత్సరాలలో 22,227 మంది రైతులకు 53,600 ఎకరాల్లో విస్తరించి రూ 34.24 కోట్ల రాయితీని మంజూరు చేశామని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగ వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు అవసరమైన రాయితీలు, నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సహకారాన్ని అందిస్తోందని స్పష్టం చేశారు. రైతులు సంప్రదాయ పంటలు నుంచి వాణిజ్య పంటలు వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్ గెలలు కొనుగోలుకు పటిష్టమైన యంత్రాంగం ఉందని, రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా పూర్తి చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. మొక్కలు నాటిన నాలుగో ఏడాది నుంచే ఉత్పత్తి మొదలై 30 ఏళ్ల వరకు ఆదాయం పొందవచ్చన్నారు. ఈ లోపు అంతర్ పంటలు వేసుకోవచ్చునని, వీటికి కూడా సబ్సిడీలు ఉన్నాయని రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్–చైర్మన్, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా ఉద్యావన శాఖ అధికారి కె.షాజానాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యస్.కె.హబీబ్ భాషా, ఆయిల్ పామ్ శాస్త్రవేత్త డా.కె.రామచంద్రుడు, రైతు నాయకులు, రైతులు, కౌలు రైతులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



నేటిధాత్రి 9
NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444




మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# ఆరోగ్యం కోసం స్త్రీలు ఈ 4 పనులు తప్పక చేయాలి

## నెలరోజుల్లోనే తేడా కనిపిస్తుంది!



**డెస్క్,నేటిధాత్రి:**
మహిళలు ఉదయం లేచిన నుంచి రాత్రి పడుకొనే వరకు ఇంటాబయట పనులతో ఫుల్ బిజీగా ఉంటారు. నిమిషం తీరిక లేకుండా పనుల్లో నిమగ్నమైపోతారు. అయితే గృహ బాధ్యతల కారణంగా మహిళలు తరచుగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఏ వయస్సులోనైనా, వారి జీవనశైలిని కొద్దిగా మార్చడం ద్వారా, వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు, వ్యాధులను నివారించవచ్చు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. కాబట్టి మహిళలు గుర్తుంచుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుకోగల ప్రాథమిక విషయాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

శారీరక శ్రమ: క్రమం తప్పకుండా వ్యాయామం చేసే స్త్రీలకు మెరుగైన రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటాయి. గుండె జబ్బులు, మధుమేహం , బీపీ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. మహిళలు మెనోపాజ్‌కు చేరుకోవడం , శారీరకంగా చురుకుగా ఉండటం వలన, వారు అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి ప్రతి స్త్రీ వారానికి 4-5 రోజులు 30-60 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి.

### చక్కగా నిద్రపోండి:

ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలకు రాత్రిపూట నిద్రపోవడం కష్టంగా మారుతోంది. అయితే మీ ఇతర బాధ్యతల మాదిరిగానే నిద్రకు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. విశ్రాంతి తీసుకోవడానికి తగినంత నిద్ర పొందడం వలన మీరు ఆరోగ్యంగా ఉండటానికి , మీ శరీరాన్ని శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది.

శారీరక పరీక్ష : ఏటా మీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని నిర్ధారించుకోండి, ఇది మీకు ఏదైనా తీవ్రమైన అనారోగ్యం వచ్చే ప్రమాదం నుంచి వెంటనే బయటపడేలా చేస్తుంది. అటువంటి పరిస్థితిలో, వైద్యులు అధిక రక్తపోటు , అధిక స్థాయి అనారోగ్య కొలెస్ట్రాల్ వంటి ప్రాథమిక విషయాలను తనిఖీ చేస్తారు.

### ఆహారంపై శ్రద్ధ వహించండి:

మీరు తినే దానిపై శ్రద్ధ వహించండి. ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచి లేని ఆహారం కాదు. బదులుగా, ఇది ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు , కార్బోహైడ్రేట్లతో కూడిన భోజనం తినాలి . మీరు దీనికి రకరకాల కూరగాయలు , పండ్లను జోడించవచ్చు.

# చలికాలంలో జలుబు, దగ్గు వేధిస్తోందా?

**●"ఉసిరి టీ" తాగితే మంచిదట! - పైగా ఈ ప్రయోజనాలు కూడా! ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం అధికం**

**●ఇండియన్ గూస్ బెర్రీతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు**

**హైదరబాద్,నేటిధాత్రి:**
చలికాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఈ సీజన్‌లో శరీరం నిస్తేజంగా మారడమే కాదు.. వ్యాధి నిరోధకశక్తి తగ్గుతుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలు వేగంగా శరీరంలోకి చేరి.. జలుబు, దగ్గు, జ్వరాలు ఇబ్బందిపెడుతుంటాయి. ఇలాంటి సమయంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు తీసుకోవాలి. తద్వారా ఎలాంటి రోగాలతో అయినా పోరాడే సామర్థ్యం లభిస్తుంది. అలా ఇమ్యూనిటీ అందించే ఫుడ్స్?లో ఉసిరితో తయారయ్యే టీ కూడా ఒకటి. మరి దీని వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం..

### ఉసిరి టీ ఆరోగ్య ప్రయోజనాలు:

రోగ నిరోధక శక్తిని పెంచుతుంది: ఉసిరిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరస్తుందని.. ఫలితంగా శరీరం బాక్టీరియా, వైరస్‌లతో సమర్థవంతంగా పోరాడగలుగుతుందని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ శుభాంగి తమ్మల్వార్ అంటున్నారు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జలుబు వల్ల కలిగే గొంతు నొప్పి, వాపు వంటి లక్షణాలను తగ్గిస్తాయని అంటున్నారు.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : ఉసిరి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు. ముఖ్యంగా మలబద్ధకాన్ని నివారిస్తుందని చెబుతున్నారు. అంతేకాదు.. ఉసిరి.. జీర్ణ రసాల స్రావాన్ని ప్రేరేపించి పోషకాల శోషణను మెరుగుపరుస్తుందని.. ఫలితంగా అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గిపోతాయంటున్నారు.

కళ్ల ఆరోగ్యానికి మంచిది: ఉసిరి కళ్ల ఆరోగ్యానికి చాలా మంచిదని అంటున్నారు. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుందని, గ్లాకోమా వంటి కంటి సమస్యలను నివారిస్తుందని అంటున్నారు. అలాగే ఉసిరిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కంటి వాపును తగ్గించి.. కంటి ఎరుపు, దురద వంటి సమస్యలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఉసిరిలో యాంటీ-డయాబెటిక్ లక్షణాలు అధిక పరిమాణంలో ఉంటాయని.. రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు తగ్గుతాయని అంటున్నారు. 2020లో జర్నల్? ఆఫ్ ఆయుర్వేద అండ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ఆమ్లా సారం గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుందని, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని కనుగొన్నారు.

కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తుందని అంటున్నారు. తద్వారా గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గుతుందని అంటున్నారు.



ఫ్రీ రాడికల్స్ నష్టం తగ్గుతుంది : ఉసిరిలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఈ పండులో పాలీఫెనాల్స్, టానిన్, ఫ్లేవనాయిడ్లు ఉంటాయని.. ఇవన్నీ శరీరాన్ని ఆక్సిడేటివ్ స్ట్రెస్, ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుంచి రక్షించడంలో చాలా బాగా సహాయపడతాయంటున్నారు.

జుట్టు, చర్మ ఆరోగ్యానికి మేలు : ఉసిరిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు జుట్టు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా వెంట్రుకల కుదుళ్లు బలంగా మారి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందంటున్నారు. అలాగే, ఉసిరి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కిన్ ఇరిటేషన్, మొటిమలను తగ్గిస్తాయని.. వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తాయంటున్నారు.

క్యాన్సర్?ను నిరోధించడం: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడతాయని అంటున్నారు. ఇదే విషయాన్ని %చీ×ఎ% సభ్యుల బృందం కూడా స్పష్టం చేసింది.(రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్?చేయండి).

ఉసిరి టీ ఎలా తయారు చేయాలంటే: గిన్నెలోకి ఓ గ్లాస్ నీళ్లు పోసి చెంచా ఎండబెట్టిన ఉసిరి పొడి, కొద్దిగా అల్లం తరుగు, రెండు తులసి ఆకులు, చిటికెడు వేయించిన జీలకర్రపొడిని వేసి బాగా మరగబెట్టాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు తేనె, నిమ్మరసం చేర్చి తాగితే సరి. లేదంటే తాజా ఉసిరికాయను తురిమి మిక్సీలో పేస్టులా చేసుకోవాలి. దాన్ని నీళ్లలో మరిగించి కూడా టీ రూపంలో తీసుకోవచ్చు.

NOTE : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బీట్‌రూట్‌ను రోజూ ఎందుకు తినాలో తెలుసా..?

## కారణం తెలిస్తే వెంటనే తినడం మొదలుపెడతారు..!



బీట్‌రూట్ అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. దీని రుచి చాలా మందికి నచ్చదు. అలాగే బీట్‌రూట్‌ను ముట్టుకుంటే చాలు రంగు అంటుతుంది. కనుక దీన్ని తినేందుకు చాలా మంది అంత ఇష్టతను ప్రదర్శించరు. అయితే వాస్తవానికి బీట్‌రూట్‌ను సూపర్ ఫుడ్ అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ బీట్‌రూట్‌లో ఉంటాయి. కనుక బీట్‌రూట్‌ను తినాలని వారు సూచిస్తున్నారు. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల రక్త సరఫరాకు ఉండే అడ్డంకులు తొలగిపోయి రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది.

### గుండె జబ్బులు రావు..


బీట్‌రూట్‌ను తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో వెల్లడైంది. కనుక బీట్‌రూట్‌ను రోజూ తింటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. అలాగే తీవ్రమైన వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్‌రూట్ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువ. అలాగే ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. కనుక బీట్ రూట్‌ను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారు బీట్‌రూట్‌ను తింటుంటే రక్తంలో చక్కెర స్థాయిలను చాలా సులభంగా మేనేజ్ చేసుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపు చేయవచ్చు.

### బరువు తగ్గవచ్చు..

బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో ఇవి మెదడుకు రక్త సరఫరాను పెంచుతాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి బీట్‌రూట్ ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

బీట్‌రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే వ్యాధులను తగ్గిస్తుంది. దీంతో సీజనల్‌గా వచ్చే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం కూడా అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. మలబద్దకం సమస్య ఉన్నవారు రోజూ బీట్‌రూట్ ను తింటే త్వరగా ఆ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# మీ జుట్టుకు రక్షణ ఈ పొడులే!

ఆయుర్వేదంలో జుట్టును సంరక్షించుకోవటానికి అనేక పద్ధతులు ఉన్నాయి. వీటిలో హెయిర్‌మాస్కలను తయారుచేసుకోవటం ఒక ప్రధానమైన అంశం. ఈ హెయిర్‌మాస్కను ఎలా తయారుచేసుకోవాలో చూద్దాం..

### తయారీ విధానం

మన జుట్టును సంరక్షించే అనేక రకాల పొడర్లు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఒక గిన్నెలోకి తీసుకొని.. వాటిని నీటితో కానీ.. పెరుగుతో కానీ.. కొబ్బరినూనెతో కానీ కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 30 నిమిషాలు వదిలేయాలి. ఆ తర్వాత షాంపుతో జుట్టును కడగాలి. ఇప్పుడు ఆ పొడర్లు ఏమిటో చూద్దాం..

### భృంగరాజ పొడి

భృంగరాజను మూలికల్లో రారాజుగా పిలుస్తారు. ఇది జుట్టును బలంగా చేస్తుంది. జుట్టు ఊడిపోకుండా కాపాడుతుంది. కొందరిలో జుట్టు తెల్లపడకుండా అడ్డుకుంటుంది.

### ఉసిరి పొడి

ఉసిరి పొడిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు నిగనిగలాడేలా చేస్తుంది. జుట్టు బలంగా పెరగటానికి ఉపకరిస్తుంది.

### వేప పొడి

కొందరికి మాడుపై బ్యాక్టీరియా చేసి రకరకాల సమస్యలు ఏర్పడుతూ ఉంటాయి. దురద పెడుతూ ఉంటుంది. ఈ సమస్యలకు వేప పొడి మంచి పరిష్కారమని చెప్పాలి.

### మందార పొడి


మందారంలో విటమిన్స్, అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి జుట్టు ఊడిపోకుండా రక్షిస్తూ ఉంటాయి.

### మెంతి పొడి

మెంది పొడిలో ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్‌లు ఉంటాయి. ఇవి జుట్టు ఉడిపోకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెంతి పొడిని పెరుగుతో కలిపి రాస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయి.

### కుంకుడు పొడి

జుట్టులో ఉండే దుమ్మును తొలగించటంలో కుంకుడు పొడి ప్రధానమైన పాత్ర పోషిస్తుంది. దీని వల్ల జుట్టులో సహజంగా ఉండే నూనెలకు ఎటువంటి ప్రమాదం ఉండదు. షికాకాయ్ పొడి కూడా జుట్టు ఆరోగ్యంగా పెరగటానికి ఉపకరిస్తుంది.



# బిగిసడలిన అందాలకు అద్భుతమైన వ్యాయామాలు

అందానికి మగువలు ఇచ్చే ప్రాధాన్యం అంతాఇంతా కాదు. వివాహం జరిగి పిల్లలు పుట్టాక వారిలోని బిగువు కొంత సడలుతుంది. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. వక్షోజాలు వదలు కావడాన్ని చాలామంది జీర్ణించుకోలేరు. అయితే, ఇందుకు బోల్డన్ని కారణాలు కూడా ఉండొచ్చు. అంటే జీవనశైలి, జెనెటిక్స్, ఆరోగ్యంపైనా ఇది ఆధారపడి ఉంటుంది. ఇలాంటి వారికి 20 ఏళ్ల వయసులోనే వక్షోజాల బిగుత సడలిపోయి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, ఈ మాత్రానికే కుంగిపోవాల్సిన అవసరం లేదు. చిన్నచిన్న వ్యాయామాల ద్వారా వదులైన వక్షోజాలను బిగుతుగా చేసుకోవచ్చు. పూర్వ స్థితికి తీసుకురావొచ్చంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

వైడ్ టు క్లోజ్ పుషప్

ఈ వ్యాయామం కోసం తొలుత పుషప్ పొజిషన్ తీసుకోవాలి. చేతులు సరిగ్గా మీ భుజాల కింద కాస్త ఎడంగా ఉండాలి. ఆ తర్వాత వ్యాయామం ప్రారంభించాలి. ఈ క్రమంలో వక్షోజాలు నేలకు తగిలేలా పుషప్స్ చేయాలి. ఆ తర్వాత మళ్లీ పైకి లేవాలి. ఇలా కిందికిపైకి 15 రెప్స్‌తో 3 సెట్లు పూర్తిచేయాలి.

డంబెల్ బెంచ్ ప్రెస్

ఈ వ్యాయామంలో వెనక ఓ ఏటవాలు బెంచ్ లాంటిది ఉండాలి. దానికి ఆనుకుని రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకోవాలి. అరచేతులు పాదాలకు ఎదురుగా ఉండాలి. ఇప్పుడు కాళ్లను గాల్లోంచి నేలపైకి నెమ్మదిగా తీసుకొచ్చి ఊపిరి తీసుకోవాలి. ఇప్పుడు డంబెల్స్ ఉన్న చేతలను చాతీపైకి నిలువుగా తీసుకురావాలి. ఈ క్రమంలో డంబెల్స్ రెండు ఒకదాన్ని ఒకటి నెమ్మదిగా తాకాలి. అంటే చేతులు 'వి' ఆకారంలో కదలాలన్నమాట. ఆ తర్వాత చేతులను నెమ్మదిగా కిందికి దించాలి. ఇప్పుడు శ్వాసను విడిచిపెట్టాలి. ఆ తర్వాత మళ్లీ మునుపటిలా చేయాలి. ఇలా 15 రెప్స్‌తో 3 సెట్లు చేయాలి.

ఇంక్లైన్ డంబెల్ ఫ్లై

డంబెల్ బెంచ్ ప్రెస్‌లానే దీనిని కూడా ఏటవాలు బెంచ్ పైనే చేయాలి. రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకుని చేతులను నిటారుగా లేపాలి. ఇప్పుడు చేతులను అలాగే వెనక్కి వంచాలి. అంటే సమాంతరంగా తీసుకురావాలి. ఇప్పుడు ఒక క్షణం ఆగి శ్వాసను వదులుతూ చేతులను మళ్లీ యథాస్థానంలోకి తెచ్చుకోవాలి. దీనిని కూడా మూడుసెట్లుగా చేయాలి.

కేబుల్ క్రాసోవర్

ఇందులో మిషన్ పుల్లీ హ్యాండిళ్లను కిందకు లాగాల్సి ఉంటుంది. ఇందుకోసం మొదట మిషన్ రెండు వైపులా పుల్లీలను హై లెవల్‌కు సెట్ చేసుకోవాలి. అలాగే, బరువును సర్దుబాటు చేసుకోవాలి. తొలుత తేలికైన బరువుతో ప్రారంభించి ఆ తర్వాత సౌకర్యంగా అనిపిస్తే బరువును పెంచుకుంటూ పోవచ్చు. మిషన్ మధ్యలో నిలబడి పాదాలను భుజం వెడల్పులో ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు కుడి కాలిని ఒక అడుగు ముందుకు వేసి పుల్లీలను లాగాలి. ఈ క్రమంలో నడుమును కూడా కొంచెం వంచి చాతీ కండరాలు సాగినట్టు అనిపించే వరకు చేతులను చాచాలి. ఊపిరి పీల్చుకుని తిరిగి యథాస్థానానికి రావాలి. ఇలా 15 రెప్స్ చేయాలి.

కోబ్రా పోజ్

ఈ వ్యాయామంలో పొట్టను నేలకు ఆనించి పడుకోవాలి. ఆ తర్వాత అరచేతులను నేలకు ఆన్చాలి. ఆపై నేలను నెడుతూ తలను నెమ్మదిగా పైకి లేపాలి. అలా నడుమును కదపకుండా చాతీభాగం వరకు లేపాలి. ఈ క్రమంలో ఊపిరి పీల్చుకోవడం మర్చిపోకూడదు. తిరిగి ప్రారంభ స్థానానికి వచ్చే వరకు మూడు సెకన్ల పాటు అలాగే ఉండాలి. ఇవి కూడా మూడు సెట్స్ చేయాలి. ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం ద్వారా వక్షోజాలను తిరిగి పూర్వస్థితికి తీసుకొచ్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.



వరంగల్, నేటిధాత్రి:

# పాటే ఊపిరిగా.. ఉద్యమమే బాటగా..

●సర్కారు బడి నుంచి తెలంగాణ ఉద్యమ వేదికల దాకా..
మూడు వేలకుపైగా పాటలకు గాత్రం

●ఓటీటీ చిత్రాలకు స్వరం.. వెండితెరపై నేపథ్య గాయకుడిగా నిలవాలన్నదే లక్ష్యం

ఒక చిన్న సర్కారు బడి వేదికపై మొదలైన పాట.. వేలాది మంది ప్రజల మధ్య ఉద్యమ గీతంగా మారింది. సామాజిక చైతన్యాన్ని నింపింది. తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షకు గళమైంది. జానపదం నుంచి విప్లవ గీతం వరకు.. ఉద్యమ పాట నుంచి ఓటీటీ చిత్రాల వరకు.. తన గాత్రంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కళాకారుడు జూపాక శివ. పాటను కేవలం వినోదంగా కాకుండా.. ప్రజల సమస్యలను చెప్పే సాధనంగా భావిస్తూ ముందుకు సాగుతున్న ఆయన ప్రస్థానం ఎన్నో మలుపులతో సాగింది.

### చిన్నతనంలోనే పాటపై మక్కువ

జూపాక బుచ్చమ్మ, రవీందర్ దంపతులకు వసంతాపూర్‌లో జన్మించిన శివకు చిన్నతనం నుంచే పాటలపై ఆసక్తి పెరిగింది. శాయంపేట సర్కారు పాఠశాలలో చదువుకునే రోజుల్లోనే పాటలు పాడటం ప్రారంభించారు. పాఠశాల కార్యక్రమాలు, స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలతో మొదలైన గాన ప్రయాణం.. క్రమంగా పెద్ద వేదికలకు చేరింది. ఇతరులు పాడిన పాటలను అనుకరించడంతో మొదలైన ఆసక్తి.. స్వయంగా వేదికపై పాట పాడే స్థాయికి తీసుకెళ్లింది.

### ఓరుగల్లు గడ్డపై గాన ప్రస్థానం

కళలకు పుట్టినిల్లుగా పేరున్న ఓరుగల్లు గడ్డపై ఇప్పటికే ఎంతోమంది రచయితలు, గాయకులు తమదైన ముద్ర వేశారు. వారి పాటలను వివిధ వేదికలపై ఆలపిస్తూ శివ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రజా సమస్యలు, సామాజిక అసమానతలు, అణగారిన వర్గాల ఆకాంక్షలను ప్రతిబింబించే పాటలపై దృష్టి పెట్టారు. దళిత, బహుజన ఉద్యమాల్లో గాయకుడిగా పాల్గొంటూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తన గొంతును వినిపించారు.

### తెలంగాణ ఉద్యమం.. మరో మలుపు

మలిదశ తెలంగాణ ఉద్యమం శివ కళా ప్రస్థానంలో కీలక మలుపుగా నిలిచింది. తెలంగాణ ఉద్యమ వేదికలపై గళమెత్తిన ఆయన.. 'తెలంగాణ ధూంధాం' కార్యక్రమాల ద్వారా పల్లె నుంచి పట్టణం వరకు ప్రజలకు మరింత చేరువయ్యారు. గోసి, గొంగడి ధరించి తెలంగాణ సంస్కృతి, స్వాభిమానాన్ని ప్రతిబింబిస్తూ ప్రదర్శనలు ఇచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు అనేక వేదికలపై తెలంగాణ ఉద్యమ గీతాలను ఆలపించారు. ఉమ్మడి తెలంగాణలోని పది జిల్లాల్లో పర్యటిస్తూ ఉద్యమ కళాకారుడిగా తన వంతు పాత్ర పోషించారు. ఉద్యమ కాలంలో పాటకు ఉన్న శక్తిని ప్రత్యక్షంగా అనుభవించిన శివ.. ఆ తర్వాత కూడా సామాజిక అంశాలపై పాటలు పాడటం కొనసాగించారు.

### మూడు వేలకు పైగా పాటలు.. వేలాది వేదికలు

వేదికలపై పాటలు పాడటంతో పాటు రికార్డింగ్ స్టూడియోల్లోనూ శివకు అవకాశాలు వచ్చాయి. జానపదాలు.. సామాజిక చైతన్య గీతాలు.. తెలంగాణ ఉద్యమ గీతాలు.. విప్లవ గీతాలు.. సామాజిక రుగ్మతలపై ప్రశ్నించే పాటలు..
ఇలా విభిన్న అంశాలపై పాటలు పాడారు.
వేలాది వేదికలపై ప్రదర్శనలు ఇవ్వడంతో పాటు మూడు వేలకు పైగా పాటలకు రికార్డింగ్ గాత్రం అందించినట్లు ఆయన చెబుతున్నారు. ఒక్కో పాట ఒక్కో అనుభవాన్ని.. ఒక్కో వేదిక ఒక్కో జ్ఞాపకాన్ని మిగిల్చిందని అంటున్నారు.

### ప్రముఖ రచయితల పాటలకు గాత్రం

పాటల ప్రయాణంలో పలువురు ప్రముఖ రచయితలతో కలిసి పనిచేసే అవకాశం శివకు లభించింది.
అందెశ్రీ, మాస్టర్ జి, వరంగల్ శ్రీనివాస్, మిట్టపల్లి సురేందర్, దయ నర్సింగ్, ఏపూరి సోమన్న, గిద్దె రాంనర్సయ్య, వెన్నెల శ్రీనాథ్, యోచన, బుర్ర సతీష్ తదితరులతో పాటు పలువురు సమకాలీన రచయితలు రాసిన పాటలను ఆయన ఆలపించారు.
రచయిత రాసిన భావాన్ని అర్థం చేసుకుని.. దానికి తగిన భావోద్వేగంతో గాత్రాన్ని అందించడమే తన ప్రత్యేకతగా ఆయన భావిస్తున్నారు.

### 'ఓరుగల్లు కళాశిఖరాలు'తో కళాకారులకు చేయూత

తనతో పాటు ఇతర కళాకారులకు కూడా అవకాశాలు రావాలనే ఉద్దేశంతో 'ఓరుగల్లు కళాశిఖరాలు' కళాకారుల సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంఘానికి వ్యవస్థాపక అధ్యక్షుడిగా కొనసాగుతూ కళాకారులను ఒకే వేదికపైకి తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. కళాకారులకు ప్రోత్సాహం, అవకాశాలు, వేదికలు కల్పించాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నారు.

### సాంస్కృతిక సారథిగా మరో బాధ్యత

తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన కళాకారులకు ఉపాధి కల్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఏర్పడిన తెలంగాణ సాంస్కృతిక సారథి సంస్థలోనూ శివ తన సేవలను కొనసాగిస్తున్నారు.
ఉద్యమ కళాకారుడు ధారా దేవేందర్ సహకారంతో సంస్థలో పనిచేస్తూ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తున్నారు.

### జూపాక శివ.. ఒక చూపులో



**జన్మస్థలం:** వసంతాపూర్
**తల్లిదండ్రులు:** బుచ్చమ్మ – రవీందర్
**విద్యాభ్యాసం:** శాయంపేట సర్కారు పాఠశాల
**వృత్తి:** గాయకుడు
**ప్రత్యేకత:** జానపద, సామాజిక చైతన్య, ఉద్యమ, విప్లవ గీతాలు
**రికార్డింగ్ పాటలు:** 3,000కు పైగా
**వేదికలు:** వేల సంఖ్యలో
**ఉద్యమ ప్రస్థానం:** మలిదశ తెలంగాణ ఉద్యమం
**సంస్థ:** ఓరుగల్లు కళాశిఖరాలు – వ్యవస్థాపక అధ్యక్షుడు
**బాధ్యత:** తెలంగాణ సాంస్కృతిక సారథి – జిల్లా అధ్యక్షుడు
**సినీ ప్రస్థానం:** ఓటీటీ చిత్రాలకు గాత్రం
**లక్ష్యం:** నేపథ్య గాయకుడిగా వెండితెరపై గుర్తింపు

### కుటుంబమే బలం.. అర్చన ప్రోత్సాహమే అండ

ఒక కళాకారుడి విజయం వెనుక కుటుంబం అందించే ప్రోత్సాహం ఎంతో కీలకం. శివ జీవితంలోనూ ఆయన సతీమణి అర్చన పాత్ర ప్రత్యేకం. ప్రేమ వివాహం చేసుకున్న వీరిద్దరూ జీవితంలో ఎన్నో కష్టసుఖాలను కలిసి ఎదుర్కొన్నారు. కళాకారుడిగా ఎదిగే క్రమంలో శివకు అర్చన అడుగడుగునా ప్రోత్సాహం అందించారు. కష్టాల్లోనూ.. కన్నీళ్లలోనూ తోడుగా నిలిచి విజయపథంలో నడిపిస్తున్నారని శివ చెబుతున్నారు. పిల్లలు క్రితి, లల్లు అంటే ఆయనకు పంచప్రాణాలు. కళా ప్రస్థానంలో ఎంత బిజీగా ఉన్నా కుటుంబానికి ప్రత్యేక స్థానం ఇస్తారు.

### పాటే ఆయుధంగా..

సమాజంలో మార్పు రావాలంటే ప్రజల్లో చైతన్యం అవసరమని భావించిన శివ.. తన పాటను ఆ మార్పుకు సాధనంగా మలుచుకున్నారు. సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో సామాజిక చైతన్య గీతాలను ఆలపిస్తూ ప్రజలకు చేరువయ్యారు.



### పేరు తెచ్చిన పాటలు

జూపాక శివ గాత్రంలో ప్రేక్షకుల ఆదరణ పొందిన పాటల్లో కొన్ని..
01. ఎలుకుర్తిలో పొద్దు పొడవనంటుంది
02. తల్లి నా వెలిశాల
03. ఏడేడు దారుల్లో
04. బురద నుంచి బువ్వను తీస్తే
ఈ పాటల ద్వారా ఆయనకు మరిన్ని అవకాశాలు లభించాయి. ఒక్కో పాటతో కొత్త శ్రోతలను సంపాదించుకుంటూ గాన ప్రస్థానాన్ని విస్తరించారు.
నచ్చిన గాయకుడు.. అభిమాన రచయిత
ఇష్టమైన గాయకుడు: గద్దర్
ఇష్టమైన రచయిత: తుమ్మనపల్లి రాజు
పాటల ప్రపంచంలో తనకు స్ఫూర్తినిచ్చిన వారిని శివ ఎప్పటికీ గుర్తుంచుకుంటారు.

### ప్రోత్సహించిన వారి జాబితా పెద్దదే..

తన ఎదుగుదలలో సహకరించిన పలువురిని శివ ప్రత్యేకంగా గుర్తుచేసుకుంటారు. దాసరపు నరేష్, పుల్లూరి సమ్మయ్య, నెల్లుట్ల సుమన్, తాళ్ల సునీల్, గోల్కొండ బుచ్చన్న, ధారా దేవేందర్, బిషడి రాజు, లలిత వినోద్, అమూల్య వేణు, విల్సన్, భరత్, కిట్టు, బూడిద సురేందర్, కేతపాక మధు, గౌరారపు యుగేందర్, గళం టీవీ భాస్కర్ తదితరులు తనను ప్రోత్సహించారని ఆయన పేర్కొంటున్నారు.

### రేపటి లక్ష్యం.. నేపథ్య గాయకుడిగా

సర్కారు బడి వేదికపై మొదలైన పాట.. తెలంగాణ ఉద్యమ వేదికలను దాటి రికార్డింగ్ స్టూడియోలకు చేరింది. అక్కడి నుంచి ఓటీటీ చిత్రాల వరకు ప్రయాణించింది. ఇప్పుడు శివ ముందున్న లక్ష్యం ఒక్కటే. వెండితెరపై నేపథ్య గాయకుడిగా తన స్వరాన్ని వినిపించడం. ఓటీటీ చిత్రాలకు పాటలు పాడుతున్న శివ.. సినిమాల్లోనూ నేపథ్య గాయకుడిగా అవకాశాలు సాధించాలనే పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. పాటను జీవనంగా. గానాన్ని ప్రయాణంగా. ప్రజా చైతన్యాన్ని తన బాధ్యతగా భావిస్తూ సాగుతున్న జూపాక శివ ప్రస్థానం ఇంకా కొనసాగుతూనే ఉంది.

# దుగ్గొండి పీహెచ్‌సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



●వైద్య సేవలు, సిబ్బంది హాజరుపై ఆరా
●రోగులకు అందుతున్న సౌకర్యాల పరిశీలన
●మెరుగైన వైద్యం అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచన



దుగ్గొండి, నేటిధాత్రి:
వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవలు, సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒకే గ్రామంలో ఏళ్ల తరబడి తిష్ట.. కార్యదర్శులపై ప్రత్యేక దృష్టి

●అధికార పార్టీ నేతల అండతోనే కొనసాగుతున్నారన్న ఆరోపణలు
●అవినీతి ఆరోపణలున్న కార్యదర్శులను బదిలీ చేయాలి
●నిజాయితీ గల సిబ్బందిని నియమించాలి: కొంగర ప్రభాకర్



వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం

వరంగల్, నేటిధాత్రి:
వరంగల్ జిల్లాలోని కొన్ని గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు ఏళ్ల తరబడి ఒకే గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారని, వారిపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొంగర ప్రభాకర్ ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల అండతోనే కొందరు కార్యదర్శులు ఒకే చోట కొనసాగుతున్నారన్న ఆరోపణలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అవసరమైతే ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్యదర్శులను ఇతర జిల్లాలకు బదిలీ చేసి, నిజాయితీ గల కార్యదర్శులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అజయ్ కుమార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు.

# అంబేద్కర్ రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి



●అసెంబ్లీ, పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలి
●ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతి
●అంబేద్కర్ గౌరవం, రాజ్యాంగ విలువలకు చట్టపరమైన రక్షణ కల్పించాలి
●డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ డిమాండ్



హనుమకొండ, నేటిధాత్రి:
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గౌరవం, ఆలోచనలు, రాజ్యాంగ విలువలకు రక్షణ కల్పించేలా ప్రత్యేక 'అంబేద్కర్ రక్షణ చట్టం' తీసుకురావాలని దళిత బహుజన సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హనుమకొండ టీచర్స్ కాలనీలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, ఆయన ఆశయాలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంబేద్కర్ పేరు, ప్రతిష్ఠ, రాజ్యాంగ స్ఫూర్తిని అవమానించే చర్యలను అరికట్టేందుకు చట్టపరమైన రక్షణ కల్పించాలని కోరారు. రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, పార్లమెంటులో ఈ అంశాన్ని ప్రస్తావించి కేంద్రం ద్వారా ప్రత్యేక చట్టం తీసుకువచ్చేలా కృషి చేయాలని ఎంపీ కడియం కావ్యను కోరారు. కార్యక్రమంలో చుంచు రాజేందర్, మాదాసి సురేష్, ఖేడేలా ప్రసాద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పరకాల గడ్డపై రక్తపు సంతకం..



●జెండా కోసం కదిలిన ప్రజలపై కాల్పులు..
●ఎందరో నేలకొరిగిన అమరులు..
●నిజాం పాలనకు వ్యతిరేక పోరాటానికి పరకాల గడ్డ చారిత్రక ప్రతీక

పరకాల,నేటిధాత్రి:
స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలన కొనసాగుతున్న రోజులు. ప్రజల్లో స్వేచ్ఛా కాంక్ష ఉవ్వెత్తున ఎగసిన సమయం. జాతీయ జెండాను ఎగురవేసేందుకు పరకాల గడ్డపైకి కదిలిన ప్రజలపై సాగిన దాడి రక్తపుటేరులు పారించింది. 1947 సెప్టెంబర్ 2న జరిగిన పరకాల ఘటన తెలంగాణ చరిత్రలో రక్తసిక్త అధ్యాయంగా నిలిచింది. జాతీయ జెండా ఎగురవేసేందుకు తరలివచ్చిన ఉద్యమకారులపై నిజాం అనుకూల సాయుధ బలగాలు దాడి చేసినట్లు చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి. ఈ ఘటనలో ఎందరో ప్రాణాలు కోల్పోయినట్లు పలు ఆధారాలు,కథనాలు పేర్కొంటున్నాయి.

### జెండా కోసం కదిలిన జనం.. రక్తపాతంతో అడ్డుకున్న పాలన

1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం పాలనలోనే కొనసాగింది. దీంతో సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయాలని కోరుతూ ప్రజల్లో ఉద్యమం ఉధృతమైంది. పరకాల,పరిసర గ్రామాలు ఈ పోరాటానికి ముఖ్య కేంద్రాలుగా మారాయి. అందులో భాగంగా 1947 సెప్టెంబర్ 2న జాతీయ జెండా ఎగురవేసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు పరకాల వైపు తరలివచ్చారు. జెండాతో కదిలిన ప్రజలను అడ్డుకునేందుకు నిజాం అనుకూల బలగాలు దాడికి దిగినట్లు చారిత్రక వర్ణనలు చెబుతున్నాయి. కాల్పులు,దాడులతో పలువురు ప్రాణాలు కోల్పోగా మరెందరో గాయపడ్డారు. ఈ ఘటనను అనంతరందక్షిణాది జలియన్‌వాలాబాగ్‌గా పలువురు అభివర్ణించారు. ప్రజలపై హింసకు పాల్పడి ఉద్యమాన్ని అణచివేయాలని ప్రయత్నించినా నిజాం పాలనకు వ్యతిరేకంగా రగిలిన పోరాట స్ఫూర్తి మాత్రం చల్లారలేదు.

### అమరధామం..త్యాగాలకు నిశ్శబ్ద సాక్ష్యం

పరకాల ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల జ్ఞాపకార్థం నిర్మించిన అమరధామం నేటికీ ఆ త్యాగాలకు గుర్తుగా నిలుస్తోంది. 2003 సెప్టెంబర్ 17న అమరధామం ప్రారంభమైనట్లు స్థానిక చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి. అమరవీరుల త్యాగాలను స్మరించుకునే కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తుంటారు. రక్తంతో తడిసిన ఆ నేల నాటి ప్రజల స్వేచ్ఛా ఆకాంక్షకు,త్యాగాలకు నేటికీ సాక్ష్యంగా నిలుస్తోంది.



### సెప్టెంబర్ 17 హైదరాబాద్ చరిత్రలో కీలక మలుపు

హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసే ప్రక్రియలో 1948 సెప్టెంబర్ 13న భారత ప్రభుత్వం సైనిక చర్యను ప్రారంభించింది. ఐదు రోజుల అనంతరం సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. దీంతో నిజాం పాలనకు ముగింపు పలికింది. పరకాల వంటి ప్రాంతాల్లో సాగిన ప్రజా ఉద్యమాలు,అమరవీరుల త్యాగాలు హైదరాబాద్ సంస్థాన విలీన చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయంగా నిలిచాయి. సెప్టెంబర్ 17న ఆ చారిత్రక పరిణామాలను, నాటి పోరాటాలను స్మరించుకుంటారు. పరకాల గడ్డపై చిందిన రక్తం స్వేచ్ఛ కోసం సాగిన ప్రజా పోరాట చరిత్రకు చెరిగిపోని సాక్ష్యం.

### సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి

"హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. ఈ చారిత్రక ఘట్టాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. హైదరాబాద్ సంస్థాన విలీన పోరాటంలో పరకాల ప్రాంతానికి ప్రత్యేక స్థానం ఉంది. పరకాల అమరవీరుల త్యాగాలను, వారి పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చాలి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా బీజేపీ శ్రేణులు సెప్టెంబర్ 17న జాతీయ జెండాలు ఎగురవేసి విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తాయి. ప్రభుత్వం కూడా అధికారిక కార్యక్రమాలు నిర్వహించి అమరవీరులకు నివాళులు అర్పించాలి.



డాక్టర్.సిరంగి సంతోష్‌కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకుడు

# నీ ఆస్తులు.. మా ఆస్తుపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం! రేవంత్.. నువ్వు సిద్ధమా?




హైదరాబాద్, నేటిధాత్రి:
రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులు, తమ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు సవాల్ విసిరారు. ధరణి నుంచి భూభారతి వరకు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో జరిగిన భూ వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

### రేవంత్.. రెడీనా?

తన కింద పనిచేసే అధికారులతో కాకుండా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిద్దామని హరీశ్‌రావు అన్నారు. తమ ఆస్తులు, రేవంత్‌రెడ్డి కుటుంబం, ఆయన సోదరుల ఆస్తుల పెరుగుదలపైనా విచారణకు సిద్ధమని ప్రకటించారు.

### 308 ఎకరాలపై ఆరోపణలు

రేవంత్‌రెడ్డి కుటుంబానికి 308 ఎకరాల భూమి ఉందన్న సమాచారం తమకు అందిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఆ భూముల సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డు అమరిక, బుల్లెట్ రైలు ప్రాజెక్టులు వచ్చినట్లు తెలిసిందన్నారు. భవిష్యత్ నగరం పరిసరాలతో పాటు ఇతర ప్రాంతాల్లోని భూముల వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999